# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంచిక: 540 (కంప్లిమెంటరీ కాపీ) పేజీలు :12 బుధవారం05 మార్చి2025

DIGITAL EDITION







# ఎవరిని వదిలిపెట్టం

ప్రజా గొంతుక డెస్క్ ఆంధ్రప్రదేశ్‌లో కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత ఎక్కువగా రెడ్‌బుక్‌పైనే చర్చ సాగుతోంది.. ఏపీలో రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తోంది అంటూ వైసీపీని విమర్శిస్తోంది..అయితే, రెడ్‌బుక్‌పై మరోసారి కీలక వ్యాఖ్యలు చేశారు మంత్రి నారా లోకేష్.. టీడీపీ కేంద్ర కార్యాలయంలో జరిగిన గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ విజయోత్సవ వేడుకల్లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, కూటమి నేతలతో కలిసి పాల్గొన్న ఆయన.. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రెడ్ బుక్ తన పని తాను చేసుకువెళ్తుందన్నారు.. చట్టాన్ని ఉల్లంఘించే వారిపై చర్యలు తీసుకునే ప్రక్రియ స్టార్ అయ్యిందన్నారు.. అయితే, ఎవరినో వదిలేస్తాం అనే ఆలోచన మాత్రం వద్దు అంటూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు లోకేష్..




# మహిళా సంఘాలకు ఆర్టీసీ అద్దె బస్సులు..

ప్రజా గొంతుక డెస్క్ మహిళా సంఘాలకు ఆర్టీసీ అద్దె బస్సులు ఇవ్వడంపై..రేవంత్ సర్కార్ కీలక ఆదేశాలు జారీ చేసింది. మహిళా సంఘాలకు ఆర్టీసీ అద్దె బస్సులు కేటాయిస్తూ జీవో జారీ చేసింది తెలంగాణ ప్రభుత్వం.మొదటి విడతలో 150 మండల సమాఖ్యలకు 150 ఆర్టీసీ అద్దె బస్సులు ఇవ్వనున్నారు. ఆ తర్వాత మిగిలిన మండల సమాఖ్యలకు 450 ఆర్టీసీ అద్దె బస్సులు ఇస్తారు.ప్రతి నెల ఒక్కో బస్సుకు అద్దె రూ. 77, 220 చెల్లించనుంది ఆర్టీసీ. బస్సుల కొనుగోలు కోసం మహిళా సంఘాలకు బ్యాంకు గ్యారంటీ ఇవ్వనుంది ప్రభుత్వం. దేశంలోనే తొలిసారిగా మహిళా సంఘాల ద్వారా ఆర్టీసీ బస్సులు నడువనున్నట్లు కాంగ్రెస్ పార్టీ నేతలు చెబుతున్నారు.



# గాయని కల్పన ఆత్మహత్యాయత్నం

ప్రజా గొంతుక డెస్క్ ప్రముఖ గాయని కల్పన నిద్రమాత్రలు మింగి ఆత్మహత్మహత్నానికి పాల్పడిన సంఘటన కేపీహెచ్‌బీకాలనీ పోలీస్‌స్టేషన్ పరిధిలో మంగళవారం చోటుచేసుకుంది.పోలీసుల వివరాల ప్రకారం గాయని కల్పన నిజాంపేట రోడ్డులోని వర్టెక్స్ ప్రీవీలేజ్ విల్లాస్‌లో నివాసముంటుంది. రెండ్రోజులుగా ఆమె ఇంటి తలుపులు తీయకపోవడంతో పక్క ఫ్లాట్ వారు అనుమానంతో పోలీసులకు సమాచారం అందించారు. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు కల్పన ఇంటి తలుపులు తీసి లోపటికి వెళ్లగా.. కల్పన అపస్మారక స్థితిలో కనిపించింది. వెంటనే పోలీసులు సమీపంలోని హోలిస్టిక్ దవాఖానకు తరలించగా, కల్పన పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు తెలిపారు.



# మా వాహనాలకే టోల్ వసూలు చేస్తారా..

ప్రజా గొంతుక డెస్క్ లోకల్ గా ఉండే తమ వాహనాలకు కూడా టోల్ వసూల్ చేయడాన్ని నిరసిస్తూ, భిక్కనూరు టోల్ ప్లాజా వద్ద మండలంలోని రామేశ్వర్ పల్లి గ్రామస్తులు ఆందోళనకు దిగడంతో స్వల్ప ఉద్రిక్తతకు దారితీసింది.కూరగాయల గంపలను తీసుకువెళుతున్న తమ వాహనాలకు టోల్ వసూల్ చేయడాన్ని సీరియస్ గా తీసుకున్నారు వ్యాపారులు. దీంతో మంగళవారం తెల్లవారుజామున పెద్ద ఎత్తున ప్లాజా వద్దకు చేరుకొని సిబ్బందితో వాగ్వాదానికి దిగారు. అంతటితో ఊరుకోకుండా బూత్ లను మూసి వేయించి, వాహనాలను ఉచితంగా పంపించి, ఆ తర్వాత టోల్ ప్లాజా వద్ద అరగంట పాటు బైఠాయించి ఆందోళనకు దిగారు. దీంతో మేనేజర్ ప్రకాష్, సిబ్బంది వారిని సముదాయించి సమస్య వెంటనే పరిష్కరించేలా కృషి చేస్తానని హామీ ఇవ్వడంతో శాంతించిన గ్రామస్తులు వెను తిరిగి వెళ్ళిపోయారు.



# బకాయిలను చెల్లించండి...

ప్రజా గొంతుక డెస్క్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రెండో రోజు ఢిల్లీ పర్యటనలో కేంద్రమంత్రులను కలుస్తున్నారు. ప్రహ్లాద్ జోషిని కలసి రాష్ట్రానికి రావాల్సిన రెండు వేల కోట్ల రూపాయల బకాయిలను వెంటనే చెల్లించాలని ఆయనను కోరారు.మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో కలసి ఆయన రెండో రోజు ఢిల్లీలో పర్యటిస్తున్నారు. పౌర సరఫరాల శాఖకు సంబంధించిన బకాయిలను వెంటనే చెల్లించాలని కోరారు.



# 5 కోట్లు ఇస్తేనే భూములిస్తాం

ప్రజా గొంతుక డెస్క్ గో బ్యాక్.. గో బ్యాక్ అంటూ నినాదాలుహామీలను మరిచిన నేతలు..అధికారులని మండిపాటుమామునూరుకు బైపాస్ రోడ్డు వేసేది లేదనే ఎంఎల్ఎ ప్రకటనతో మరింత ఆగ్రహంవరంగల్ =నెక్కొండ రహదారిపై గుంటూరుపల్లిలో ఆందోళనపరిస్థితి ఉద్రిక్తం..అడ్డుకున్న పోలీసులుసర్వే చేయకుండానే వెళ్లిపోయిన ఆర్‌డిఒ, తహశీల్దార్, అధికారులువరంగల్ జిల్లాలో మామునూరు ఎయిర్‌పోర్టు కోసం ఎకరానికి రూ.5 కోట్లు ఇస్తేనే భూములు ఇస్తామని భూ బాధితులు సర్వే కోసం మంగళవారం వచ్చిన అధికారులకు తెగేసి చెప్పారు.



# గాంధీ ఆస్పత్రిలో మంత్రి ఆకస్మిక తనిఖీలు

ప్రజా గొంతుక డెస్క్ గాంధీఆస్పత్రిలో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఈరోజు ఆకస్మిక పర్యటన చేశారు. నేరుగా అవుట్ పేషెంట్ వార్డుకు వెళ్లి, ఓపీలో ఉన్న పేషెంట్లతో మాట్లాడారు.డాక్టర్ల అటెండెన్స్ షీట్ తెప్పించుకుని పరిశీలించారు. ఓపీలో ఉండాల్సిన ప్రొఫెసర్లు, అసోసియేట్ ప్రొఫెసర్లు అందుబాటులో లేకపోవడంపై మంత్రి సీరియస్ అయ్యారు. ముందస్తు సమాచారం లేకుండా డ్యూటీకి గైర్హాజరైన డాక్టర్లపై చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులను ఆదేశించారు. ఆయా డాక్టర్లకు షోకాజ్ నోటీసులు ఇచ్చి వివరణ తీసుకోవాలని సూపరింటెండెంట్, డీఎంఈను ఆదేశించారు.ఓపీ, ఐపీ, ఎంసీహెచ్, ఐవీఎఫ్, ఓపీ డయాగ్నస్టిక్ సర్వీసెస్, స్కానింగ్ వార్డులను పరిశీలించారు. ఐవీఎఫ్ సేవల్లో జాప్యంపై మంత్రి తీవ్రంగా అసంతృప్తి వ్యక్తం చేశారు. సంబంధిత డాక్టర్లకు షోకాజ్ ఇవ్వాలని డీఎంఈను ఆదేశించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. పేదలకు మెరుగైన వైద్యం అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు. విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించే వైద్యులను ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.



# మృదుల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేసిన బుర్ర మురళి గౌడ్.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, మార్చి 4 :



మెదక్ జిల్లా. శివంపేట మండలం, పిల్లుట్ల గ్రామంలో ఎంతో బాధాకరమైన సంఘటన గ్రామానికి ఎన్నో రోజులు సేవ చేసినటువంటి పారిశుద్ధ కార్మికురాలు రెడ్డిపల్లి రామమ్మ గారు మరియు గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ గా పనిచేసిన జోగు రాములు మరణించడం ఎంతో బాధాకరం వారి పార్థిహ దేహానికి ప్రగాఢ సంతాపం తెలియజేసి వారి కుటుంబాలకు పిల్లుట్ల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గ్రామ కమిటీ అధ్యక్షులు రాఘవ రెడ్డి మరియు యువ నాయకులు బుర్ర మురళి గౌడ్ చనిపోయినటువంటి రెడ్డిపల్లి రామమ్మ కుటుంబానికి 5000 రూపాయలు మరియు ఫీల్డ్ అసిస్టెంట్ రాములు కుటుంబానికి 5000 వేల రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బుర్ర రామ గౌడ్ , బండారి కిష్టయ్య , గులేయగారి కిష్టయ్య , బొబ్బిరి శ్రీను కొత్తపల్లి నాగేష్ , పెద్దపులి సతీష్ ,దినేష్ రెడ్డి , గొల్ల స్వామి , సంద్ర విష్ణు, బవిన్ రెడ్డి, పిల్లి ప్రవీణ్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామ పెద్దలు ఉన్నారు.

# కాంగ్రెస్ సర్కార్ ప్రజాపాలనంటే అక్రమఅరెస్టుల?

మినీ అంగన్వాడీల సమస్యలు ప్రభుత్వానికి పట్టవా ? అరెస్టుల పై ఉన్న దృష్టి సమస్యలపై ఎందుకు లేదు.
శివంపేట ప్రజా గొంతుక న్యూస్,మార్చ్ 4:




మెదక్ జిల్లా. శివంపేట మండలం,మినీ నుండి మెయిన్ అయిన 4 వేల మంది అంగన్వాడి మినీ టీచర్లకు పెంచిన వేత్తనాలను 9 నెలల పెండింగ్ వేతనాలు ఇవ్వాలని వీరికి హేల్పర్స్ వెంటనే నియమించాలని హైదరాబాద్ వెళ్తున్న నాయకులను అక్రమంగా అరెస్టు చేసి ఉదయం 5 గంటల నుండి ఇంటికి వెళ్లి డోర్లు కొట్టి అక్రమ అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించడం చాలా దారుణం అని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఏ. మహేందర్ రెడ్డి అన్నారు. ఇలాంటి అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరని ఇలా అరెస్టులు చేయడం వల్లనే కెసిఆర్ ఇంట్లో కూర్చున్నాడని ఆయనకు పట్టిన గతే రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి పడుతుందన్నారు జిల్లావ్యాప్తంగా అక్రమంగా అరెస్టయినా మినీ అంగన్వాడి టీచర్లను విడుదల చెయ్యాలి అన్ని డిమాండ్ చేశారు.వెంటనే మినీ అంగన్వాడి టీచర్ల సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సరితా,సుగుణ తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి పట్టివేత

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధిబచ్చన్నపేట మండలం



జనగామ జిల్లా బచ్చన్నపేట04-03-2025 రోజు బచ్చన్నపేట పోలీసులు పెట్రోలింగ్ చేస్తూ ఉండగా ముగ్గురు వ్యక్తులు పోచన్నపేట కు వెళ్ళే దారిలో సబ్ స్టేషన్ వెనకాల గంజాయి సేవిస్తున్నారనే సమాచారంతో బచ్చన్నపేట ఎస్సై ఎస్.కె హమీద్, పోలీస్ అక్కడకు వెళ్ళి సదరు వ్యక్తులను పట్టుకొని విచారించగా వారి వద్ద 120 గ్రాముల ఎండు గంజాయి మరియు తాగడానికి ఉపయోగించిన బంగు బాటిల్ సీజ్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు,నిందితుల యొక్క వివరాలు1: కొల్లూరు దుర్గాప్రసాద్, తండ్రి పేరు ఎల్లేష్, వయస్సు,19 సంవత్సరాలు, కులం, మాదిగ, ఇందిరానగర్, బచ్చన్నపేట ,2)కొల్లూరు సంజీవ్ కుమార్, తండ్రి పేరు, అబ్బ సాయిలు, వయస్సు,36 సంవత్సరాలు, కులం,మాదిగ, వృత్తి,సెంట్రింగ్ వర్క్, ఇందిరానగర్, బచ్చన్నపేట ,%ూ%3)ముద్దంగుల ఆంజనేయులు,అంజి, అశోక్, వయస్సు, 22 సంవత్సరాలు, కులం: మాదిగ, ఎన్జీవో కాలనీ, ఈస్ట్ ప్రగతి నగర్, మౌలాలి మండలం, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా,స్వాదీన పరుచుకున్న వాటి వివరాలు 1). 123 గ్రాములు ఎండు గంజా విలువ =ం.6,000/-%ఈ సందర్భంగా అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ జనగాం శ్రీ పండరి చేతన నితిన్ గంజాయి సంబంధిత ఉత్పత్తులు మరియు అక్రమ రవాణా పై ఉక్కు పాదం మోపి జనగామ పోలీస్ డివిజన్ ను గంజాయి రహిత డివిజన్ గా చేయడమే లక్ష్యమని తెలిపినారు, తల్లిదండ్రులు మరియు కాలేజీ యాజమాన్యం పిల్లల ప్రవర్తన పై దృష్టి పెట్టాలని ఈ సందర్భంగా తెలిపినారు.గంజాయి పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన సీఐ అబ్బయ్య నర్మెట్ట ఎస్సై హమీద్ బచ్చన్నపేట కానిస్టేబుల్ రాకేశ్, తిరుపతి, తిరుపతి రెడ్డి, వినయ్ లను అభినందించినారు.





# శ్రీ శ్రీ శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి జాతర మహోత్సవంలో పాల్గొన్న మధు యాదవ్

ప్రజా గొంతుక న్యూస్ మార్చ్ 04

సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం రొయ్యపల్లి గ్రామంలో శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి జాతర మహోత్సవంలో యాదవ సంఘం సభ్యులు పాల్గొన్నారు యాదవ సంఘం సభ్యులు మాట్లాడుతూ జాతర అంగరంగ వైభవంగా ప్రతి ఏటా జరుపుకుంటామని కలిసికట్టుగా గ్రామస్తులు జాతర మహోత్సవంలో పాల్గొంటారు స్వామివారి కళ్యాణం అగ్గి గుండాలు బోనాలు ప్రతి ఏటా జరుపుకుంటాము దీనికి సహకరించిన గ్రామ పెద్దలకు చిన్న లుక్కు మా యాదవ సంఘం తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నాము

# కొంగరి రవికి పద్మశాలి సంఘం10.000 వేల రూపాయలు ఆర్థిక సహాయం

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి )షేక్ షాకీర్: హాలియా: మార్చి:04



నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం హాలియా మునిసిపాలిటీ వాస్తవ్యులు రవి టైలర్ రవి కి ప్రమాదవశాత్తు జరిగిన ఘటనలో కాలు విరగడం జరిగింది.వారిని పరామర్శించడానికి పద్మశాలి సంఘం అధ్యక్షులు కుకుడాల ఆంజనేయులు ఆధ్వర్యంలో కుల సంఘాల పెద్దల ద్వారా కొంగరి రవికి పదివేల రూపాయలను విరాళంగా ఇవ్వడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో పద్మశాలి సంఘం అధ్యక్షులు కుకుడాల ఆంజనేయులుప్రధాన కార్యదర్శి గడ్డం రమణయ్య కోశాధికారి నామిని సుధాకర్ సలహాదారు కొంగరి రమణయ్య పెద్దలు బోడ నారాయణ ఐటిపాముల శంకర్ మూషిని యాదగిరి పాల్గొన్నారు. విరాళాలు అందించిన వారిలో కుకుడాల ఆంజనేయులు 5000 నామని సుధాకర్ 2000 గడ్డం రమణయ్య 1000 బోడ నారాయణ గ 1000 కొంగరి రమణయ్య 1000రూపాయలువిరాళంగా ఇచ్చారు.పద్మశాలి సంఘం నుండి మిగిలిన దాతలు ఎవరైనా ఉంటే స్పందించి తమకు తోచిన సాయం అందించగలరని కోరుతున్నాము.ఫోనే పే గూగుల్ పే 9885607550

# యువత సామాజిక స్పృహ పెంపొందించుకోవాలి



యువత ను సామాజిక కార్యక్రమాలలో భాగస్వామ్యం చేస్తాం రాజకీయాల్లో ఉండే ప్రతిఒక్కరు బాధ్యత గా సామాజిక కార్యక్రమాలలో భాగస్వామ్యం కావాలి నియోజకవర్గ వ్యాప్తంగా సామాజిక సేవ చేసే యువకులతో టీం లు ఏర్పాటు చేయాలి
కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి ప్రజా గొంటుక న్యూస్/చౌటుప్పల్

ఒక వైపు రాజకీయాలు, మరో వైపు సామాజిక కార్యక్రమాలు చేస్తూ నిత్యం ప్రజల్లో ఉంటున్నారు మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తన మాతృ మూర్తి కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా ఉచిత కంటి వైద్య శిబిరాలకు శ్రీకారం చుట్టారు. ఇప్పటికే మునుగోడు లోని తన వ్యక్తిగత క్యాంపు కార్యాలయం లో మూడు విడతలు ఉచిత కంటి వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి 453 మంది కి ఉచిత కంటి ఆపరేషన్ లు చేయించారు.ఈ నెల 9 ఆదివారం రోజున నాంపల్లి మండల కేంద్రంలో నాలుగవ విడత ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా నాంపల్లి మండల కేంద్రంలో నిర్వహించే ఉచిత కంటి వైద్య శిబిరం లో స్థానిక నాయకులను, యువత ను భాగస్వామ్యం చేసేలా హైదరాబాద్ లోని తన నివాసంలో నాంపల్లి నాయకులతో సమావేశం నిర్వహించారు.రాజకీయాలలో ఉండే ప్రతిఒక్కరు సామాజిక సేవ అలవరుచుకోవాలని సూచించారు.ముక్యంగా యువత ను సామాజిక కార్యక్రమాలలో భాగస్వామ్యం చేయాలనీ అన్నారు.తద్వారా రాబోయే తరాన్ని సామాజిక బాధ్యత గల మనుషులుగా తయారుచేయవచ్చని తెలిపారు.నియోజకవర్గ వ్యాప్తంగా సామాజిక సేవ చేయాలనే ఆసక్తి ఉన్న యువకులతో టీం లు ఏర్పాటు చేయాలని పిలుపునిచ్చారు. యువకులను సామాజిక కార్యక్రమాలలో భాగస్వామ్యం చేయడం వల్ల వారిలో వ్యక్తిత్వ వికాసం పెంపొందుతుందని , ఇది సమాజానికి చాలా మేలు చేస్తుందన్నారు.

# ఇంటర్ పరీక్షలకు సర్వం సిద్ధం


పరీక్షలు రాయనున్న 8,341 మంది విద్యార్థులు, జిల్లా వ్యాప్తంగా 14 పరీక్షా కేంద్రాలు,
ఒక్క నిమిషం ఆలస్యమైనా నో ఎంట్రీ, ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ జోగులాంబ గద్వాల జిల్లా




గద్వాల జిల్లా వ్యాప్తంగా ఇంటర్ పరీక్షల నిర్వహణకు సర్వం సిద్ధం చేశారు. ఈనెల 5 నుంచి 25వ తేదీ వరకువార్షికపరీక్షలుజరగనున్నాయి. పరీక్షల నిర్వహణకు చీఫ్ సూపరింటెండెంట్‌లు, డిపార్ట్‌మెంట్‌ల అధికారులు, ఫ్లయింగ్‌స్క్వాడ్స్,ఇన్విజిలేటర్స్‌ను నియమించారు. జిల్లా వ్యాప్తంగా 14పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయగా, ప్రథమ, ద్వితీయ సంవత్సరానికి చెందిన 8,341 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలు జరగానున్నా యి. గంట ముందు నుంచే పరీక్ష కేంద్రాల్లోకి విద్యార్థులనుఅనుమతించనున్నారు. నిమిషం ఆలస్యమైనా అనుమతించేది లేదని జిల్లా ఇంటర్మీడియట్ అధికారి హృదయరాజ్ తెలిపారు.

## .జములమ్మ అమ్మవారిని దర్శించుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు నాగులుయాదవ్.

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ జోగులాంబ గద్వాల జిల్లా



గద్వాల జిల్లా కేంద్రంలోని నడిగడ్డ ఇలవేల్పు దైవం కొంగుబంగారంగా వేలుగోందుతున్న శ్రీ శ్రీశ్రీజమ్ములమ్మ అమ్మవారు పరుశరామ స్వామి వారిని కాంగ్రెస్ పార్టీ నాయకులు నాగులుయాదవ్ దర్శించుకున్నారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు చేయించారు. అనంతరం జములమ్మ ఆలయ కమిటీ చైర్మన్ వెంకట్రాములు నాగులు యాదవ్ కి పట్టు కండువాతో ఘనంగా సత్కరించి అమ్మవారి తీర్థ ప్రసాదాలు తీసుకొన్ని జములమ్మ తల్లీ ఆశీస్సులు పొందటం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో జములమ్మ ఆలయ కమిటీ డైరెక్టర్స్ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రుల్లో సాధారణ కాన్పులు పెరిగేలా చూడాలి

ప్రజా గొంతుక : ప్రతినిధి నక్కల శ్రీనివాస రావు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,



జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రిలలో అన్ని సౌకర్యాలు కల్పించి, సాధారణ కాన్పుల సంఖ్య పెరిగేలా చూడాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఆస్పత్రుల సూపర్‌డెంట్లతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రత్యేకంగా గర్భిణీలకు అవసరమైన చికిత్సలు, అత్యవసర సేవలు అందుబాటులో ఉండేలా చూడాలని కోరారు..

## . వివాహ వేడుకల్లో పాల్గొన్న గద్వాల నియోజకవర్గ ఇన్చార్జి సరితమ్మ.

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి /జోగులాంబ గద్వాల జిల్లా:



గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలోని వార్డ్ నెంబర్ తిమ్మప్ప కూతురు వివాహ వేడుకల్లో పాల్గొని అక్షింతలు వేసి శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అమరవాయి కృష్ణారెడ్డి,సద్దాలోనిపల్లి యు.గోపాల్, మల్దకల్ మండల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, ఎంపీపీ గోవింద్,ఉపసర్పంచ్ మల్దకల్,నాగన్న, ఏసేపు,అమృత్, అంజి,బంటు ప్రవీణ్,రాజశేఖర్,తొక్కు చిన్నయ్య, వెంకటన్న,రత్నం,నవీన్,రాజు, మల్లన్న, బాలు,ఉప్పర్ గోపాల్, సిద్దు,నరసింహులు, జై నందులు తదితరులు పాల్గొన్నారు.

## పోచం పుల్ల య్య గారి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించిన పినపాక ఎమ్మెల్యే శ్రీ పాయం వెంకటేశ్వర్లు గారు.

ప్రజా గొంతుక ప్రతినిధి నక్కల శ్రీనివాసరావు.



తేదీ 4. 3, 2025 భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు అశోక్ నగర్ కు చెందిన పోషం వెంకన్న గారి తండ్రి గారు పోశం పుల్లయ్య గారు ఈరోజు అకస్మాత్తుగా మృతి చెందినవారు ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే గారు ఈరోజు వారి స్వ గృహానికి వెళ్ళి పుల్లయ్య గారి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పిన వినపాక నియోజకవర్గం శాసనసభ్యులు గౌరవనీయులు శ్రీ పాయం వెంకటేశ్వర్లు గారు. ఈ యొక్క కార్యక్రమంలో మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పిరినాకి నవీన్ గారు కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు యువజన నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## భద్రాద్రి కొత్తగూడెం కలెక్టరేట్ ముందు ఐ.ఎఫ్.టి.యు ధర్నా

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా




భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ పథకాలను ప్రైవేటు ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పగించడం దుర్మార్గం55 ఏండ్లు నిండిన కార్మికుల కు నెలకు 10వేల పెన్షన్ ఇవ్వాలి.ఈఎస్ఐ,పిఎఫ్ ను అమలు చేయాలి.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం కలెక్టరేట్ ముందు ఐ.ఎఫ్.టి.యు ధర్నాభవన నిర్మాణ కార్మికుల సంక్షే మ బోర్డు పథకాలను ప్రైవేటు ఇన్సూరెన్స్ కంపెనీలకు కట్టబెట్టొద్దని,ప్రభుత్వమే నేరుగా సంక్షేమ పథకాలను కార్మికులకు అందించాలని ఐఎఫ్టియు జిల్లా అధ్యక్ష,కార్యద ర్శులు కొక్కు సారంగపాణి,జె.సీ తారామయ్య డిమాండ్ చేశారు.భవన నిర్మాణ కార్మికుల సమస్య లు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఐఎఫ్టియు జాతీయ కమిటీ పిలుపు మేరకు మంగళవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టరేట్ ముందు నిర్వహించిన ధర్నా కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు.భవన నిర్మాణ వెల్ఫేర్ బోర్డు అడ్వైజరీ కమిటీ ని కార్మిక సంఘాల ప్రతినిధుల తో ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.భవన నిర్మాణ కార్మికులకు పిఎఫ్,ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని, ప్రమాద బీమా 10 లక్షల రూపాయ లు ఇవ్వాలని,55 సంవత్సరాలు నిండిన కార్మికులకు నెలకు 10 వేల రూపాయలు పెన్షన్ ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు.కార్మికుల అడ్డాలవద్ద మౌలిక సదుపాయాలు కల్పించాలని,మ్యారేజి,మెటర్నిటి గిఫ్ట్ లకు లక్ష రూపాయలకు పెంచా లని,హాస్ప టలైజేషన్కు రోజుకు వెయ్యి రూపాయల చొప్పున చెల్లించాలని డిమాండ్ చేశారు.సాధారణ మరణానికి 5 లక్షలకు ప్రమాద మరణానికి 10 లక్షలకు పెంచాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేబర్ కార్డు ఉండి రెన్యువల్ చేయించుకోని కార్మికులు ప్రమాదాలకు గురై చనిపోతే మరియు వికలాంగులైన వారికి క్లైములు అందజేయాలని డిమాండ్ చేశారు.కార్మికులంద రికీ ఇందిరమ్మ ఇళ్లు,రేషన్ కార్డులు మంజూరు చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అనంతరం కలెక్టరేట్ లో ఏసిఎల్ ప్రకృద్దీన్ గారికి 15 డిమాండ్ తో కూడిన మెమో రాండాన్ని సమర్పించారు.భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు రావూరి ఉపేందర్ రావు అధ్యక్షతన జరిగిన ఈ ధర్నా కార్యక్రమంలో ఐఎఫ్టియు రాష్ట్ర నాయకులు ఎండి.రాసు ద్దిన్,గౌని నాగేశ్వరరావు,జిల్లా సహాయ కార్యదర్శిఎన్.సంజీవ్, జిల్లా కోశాధికారి మోత్కూరి మల్లికార్జునరావు,తెలంగాణ ప్రగతిశీల భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఎర్ణం శ్రీనివాస్,ఐఎఫ్ టియు జిల్లా నాయకులు బి.వెంకటమ్మ, మంకెన వెంకటేశ్వర్లు,ఎల్. మారుతీరావు,భవణ నిర్మాణ కార్మిక సంఘం నాయకులు రాజేష్,వెంకన్న,కొమరం మల్లేష్,నీలమ్మ, భద్రమ్మ, లలిత,పద్మ,నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు గాయపడిన టైలర్ కి ఆర్థిక సహాయం.అందించిన హాలియటైలర్స్అసోసియేషన్

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి)షేక్ షాకీర్: హాలియా: మార్చి:04



నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం హాలియా మున్సిపాలిటీ లో వారంరోజుల క్రితం కొంగరి రవి అనే సీనియర్ టైలర్ప్రమాదవశాత్తు బైక్ పైనుండి కింద పడగా కాలువిరిగింది.కొంగరి రవిని పరామర్శించి ఎహాలియా టైలర్స్ అసోసియేషన్ తరపున సంఘం సభ్యులురవిని పరామర్శించి,వారికి 14,000 పద్నాలుగు వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించటంజరిగింది. ఇట్టి కార్య క్రమంలో టైలర్స్ అసోసియేషన్అధ్యక్షులు ఆయిటిపాముల శ్రీనివాస్, సెక్రటరీ మూసిని యాదగిరి, అధ్యక్షులు,గడ్డం రమణయ్య, ఆదిముల ఆంజనేయులు,కోశాధికారి ఆయిటి పాముల రాము, సలహాదారు గడ్డం కృష్ణ,హరిబాబు,చిట్టి మళ్ళ వెంకటేశ్వర్లు, శ్రీనివాసచారి ,శంకర్ఆర్ మంగయ్య, గడ్డం శ్రీను.కే కర్నాకర్, చైతన్యనాయక్.పున్న కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ శ్రీ వెంకటేశ్వర స్వామి 10వ వార్షిక బ్రహ్మోత్సవం కార్యక్రమంలో పాల్గొని స్వామి వారిని ప్రత్యేక పూజలు నిర్వహించిన పినపాక ఎమ్మెల్యే శ్రీపాయం వెంకటేశ్వర్లు గారు.

ప్రజా గొంతుక ప్రతినిధి నక్కల శ్రీనివాసరావు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,



మణుగూరు మండలం తేదీ 4. 3. 20 25 భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు పివి కాలనీ శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో నిర్వహిస్తున్న శ్రీ వెంకటేశ్వర స్వామి పదవ వార్షిక బ్రహ్మోత్సవం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి స్వామివారి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం దేవాలయ ప్రాంగణంలో నిర్వహిస్తున్న హెూమగుండంలో పూజలు నిర్వహించి అనంతరం అన్నదాత కార్యక్రమంలో పాల్గొని భక్తులకు స్వామివారి తీర్థ ప్రసాదాలు వడ్డించిన పినపాక నియోజకవర్గం శాసనసభ్యులు శ్రీపాయ ము వెంకటేశ్వర్లు గారు. ఈ యొక్క కార్యక్రమంలో మణుగూరు సిఐ సతీష్ కుమార్ గారు సింగరేణి ఐ ఎన్ టి యూసి బ్రాంచ్ ఉపాధ్యక్షులు కృష్ణంరాజు గారు బ్రాంచ్ సెక్రటరీ గట్టయ్య గారు మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెరినాకి నవీన్ గారు, టౌన్ అధ్యక్షులు శివ సైదులు గారు మణుగూరు శివాలయ చైర్మన్ కూచిపూడి బాబు గారు కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు సింగరేణి కార్మికులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ షిరిడి సాయిబాబా ఆలయంలోని హుండీని ఆపరించడం జరిగినది. కేసు దర్యాప్తు కోసం సంబంధించిన సీసీ కెమెరాలను పరిశీలిస్తున్న సీఐ వెంకటేశ్వరరావు

ప్రజా గొంతుక ప్రతినిధి నక్కల శ్రీనివాసరావు.



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలం లోని ఏడూళ్ళ బయ్యారం మంగళవారం నాడు తెల్లవారుజామున రెండు గంటల ప్రాంతంలో సాయిబాబా ఆలయం లో గల హుండీ ని నిందితుడు దొంగిలించి, ఆలయం వెనకాల జాడు లో వదిలి నగదు తీసుకు వెళ్లడం జరిగింది. ఈరోజు ఏడూళ్ళ బయ్యారం సీఐ వెంకటేశ్వర రావు కేసు దర్యాప్తు కోసం సంఘటన స్థలానికి చేరుకొని సాయిబాబా ఆలయంలో చోరీ జరిగిన ప్రదేశాలను సందర్శించారు. ఆలయంలోని సీసీ కెమెరాలను పరిశీలించారు. హుండీ ని మరియు సంగట స్థల ప్రదేశాలకు ఎవరు వెళ్లకూడదు ముట్టుకోరాదని వారు తెలియజేశారు. విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ దర్యాప్తు బృంధం చోరీ చేసిన నిందితుడిని తుడిని పట్టుకుంటామని ఆయన తెలియజేశారు. కార్యక్రమంలో సీఐ వెంకటేశ్వరరావు, పోలీస్ సిబ్బంది, ఆలయ కమిటీ పాల్గొన్నారు..

## .రేపటి నుంచి ఇంటర్ పరీక్షలు ప్రారంభం.

ప్రభుత్వ జూనియర్ కళాశాల మల్దకల్ లో మొదటి సంవత్సరం పరీక్షలు రేపటి నుండి ప్రారంభం అవుతున్నట్లు... చీఫ్ సూపర్డెంట్ డిపార్ట్ మెంట్ గోవర్ధన్ శెట్టి, శ్రీరాములు తెలిపారు. ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / జోగులాంబ గద్వాల జిల్లా :



గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మొదటి సంవత్సరం పరీక్షలు రేపటినుండి ప్రారంభం అవుతాయని అన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరీక్ష రాసే విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ముఖ్యంగా వేసవికాలం కనుక త్రాగునీరు మరియు వైద్య సిబ్బందిని ఏర్పాటు చేసినట్లు తెలిపారు .కావున విద్యార్థులు ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకు పరీక్ష జరుగుతున్నట్లు తెలుపుతూ విద్యార్థులు అరగంట ముందుగానే పరీక్షా కేంద్రానికి చేరుకుని ఎలాంటి ఒత్తిడి లేకుండా పరీక్ష రాయాలన్నారు .ఈ సందర్భంగా రేపు తెలుగు మరియు హిందీ పరీక్ష జరుగుతున్నట్లు దీనికిగాను 94 మంది విద్యార్థులు కేటాయించినట్లు తెలిపారు పరీక్షా కేంద్రం చుట్టుపక్కల 144 సెక్షన్ ఉన్నట్లు వారు తెలిపారు.ఇన్విజిలేటర్ లకు తగిన సూచనలు చేసినట్లు తెలిపారు.

# అంగరంగ వైభవంగా శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి కళ్యాణం..

ఈ కళ్యాణ మహోత్సవానికి ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ దంపతులు,చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-



పదర మండలం రాయల గండి శ్రీ లక్ష్మీచెన్నకేశవ స్వామి కళ్యాణ మహోత్సవం మంగళవారం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కళ్యాణ మహోత్సవానికి ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ దంపతులు, అలాగే చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి పట్టు వస్త్రాలను సమర్పించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో హాజరై చెన్నకేశవ స్వామికి ప్రతి గ్రామం నుండి తలంబ్రాలను సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూ 400 ఏండ్ల చరిత్ర గలిగిన ఈ ఆలయం ఎంతో ప్రాధాన్యతను సంతరించుకున్నదని అన్నారు. పల్నాడు యుద్ధసమయంలో యుద్ధ ప్రావీణులను మరింత ప్రావిణ్యత పెంచేలా ఈ స్థలంలో యుద్ధ నైపుణ్యాల శిక్షణ ఇచ్చారని అన్నారు. ఆది నుండి ఇప్పటి వరకు మాల దాసరులే పూజారులుగా కొనసాగుతున్నారని అన్నారు. బ్రహ్మనాయుడు కాలానికి చెందిన రేచర్ల గోత్రానికి సామాజిక వర్గానికి చెందిన వారు అత్యధికంగా పూజలు చేస్తారని, అలాగే కార్యక్రమంలో అన్ని సామాజిక వర్గాలకు చెందిన వారు ఈ ఆలయాన్ని సందర్శిస్తున్నారని గుర్తు చేశారు.మా తండ్రి కాక పేరున ఆలయ అభివృద్ధికి కృషి చేస్తా... శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి కళ్యాణం, బ్రహ్మోత్సవాలకు ముఖ్య అతిథులుగా హాజరైన చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి ఈ సందర్భంగా మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే కోరిన విధంగానే మా తండ్రి గుడిసెల వెంకటస్వామి అందరూ ముద్దుగా పిలుచుకునే కాకా పేరున తప్పక శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి రాయల గండి ఆలయ అభివృద్ధి కోసం కృషి చేస్తానని భక్తులకు హామీ ఇచ్చారు. ఆలయ చరిత్రను రాష్ట్ర ప్రజలకు తెలిసేలా తన వంతు సహకారం అందిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు చెన్నయ్య,జిల్లా గ్రంథాలయ చైర్మన్ గంగాపురం రాజేందర్,ఆలయ చైర్మన్ ఇమ్మడి నరసింహ, అచ్చంపేట మాజీ ఎంపీపీ రామనాథం,అనిల్,కుంద మల్లికార్జున్, టీచర్ జనార్ధన్,రేనయ్య, కిన్నెర పాండు, భాస్కర్,వెంకటేష్,అంజి,పాటు వివిధ మండలాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# పరీక్ష సమయాల్లో ట్రాఫిక్ సమస్య రానియద్దు

వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ

ప్రజా గొంతుక/వరంగల్ జిల్లా/ప్రతినిధి(నవీన్):

రేపటి నుంచి ఇంటర్మీడియేట్ వార్షిక పరీక్షలు ప్రారంభమవుతున్న విషయం తెలిసిందే. విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు వెళ్లే సమయంలో ఎలాంటి ట్రాఫిక్ సమస్య రాకుండా ట్రాఫిక్ పోలీసులతో పాటు స్థానిక పోలీసులు సైతం ముందస్తు చర్యలు తీసుకోవాలని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ తెలిపారు.ప్రధానంగా విద్యార్థులు సమయానికి పరీక్షా కేంద్రాలకు చేరేందుకు పోలీసులు తమ వంతు సహకారాన్ని అందజేయాలని సూచించారు.

# భార్యపై అనుమానంతో భర్త కత్తితో దాడి

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ కేంద్రంలోని పాల్వంచ పట్టణంలో భార్యపై అనుమానంతో భర్త కత్తితో దాడి ఘటన.పాల్వంచ పట్టణంలో జరిగింది. పాల్వంచ వర్తక సంఘ భవనం పక్కన అద్దెకు.రేగా లక్ష్మి. వయసు 28 సంవత్సరాలు.భర్త రవీందర్ గత సంవత్సరాల కాలం నుంచి పాల్వంచలో నివాసం ఉంటున్నారు.వీరికి గత కొంతకాలంగా గొడవ జరుగుతూ వస్తుంది సుమారు 10 గంటల సమయంలో భర్త భార్యల మధ్య గొడవ జరిగింది.ఆ ఆవేశంలో భార్యపై భర్త కత్తితో దాడి చేశాడు.ప్రస్తుతం భార్య లక్ష్మి కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతుంది.

# పొదెం వీరయ్య కు ఎమ్మెల్సీ ఇవ్వాలి యూత్ కాంగ్రెస్ నాయకులు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం డీసీసీ అధ్యక్షులు, భద్రాచలం మాజీ ఎమ్మెల్యే పొదెం వీరయ్య కు ఎమ్మెల్సీ ఇవ్వాలని యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గడ్డం రాజశేఖర్, భద్రాచలం అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు యెదారి ప్రదీప్ అధిష్టానాన్ని కోరారు.జిల్లా కేంద్రం కొత్తగూడెం డీసీసీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతు పార్టీకి వీర విధేయుడైన వీరయ్య ములుగు ఎమ్మెల్యేగా గెలిచి, సీతక్క కోసం సిట్టింగ్ స్థానాన్ని వదిలి భద్రాచలం నుంచి పోటీచేసి కేవలం 14రోజుల్లోనే అందరి మద్దతు కూడకట్టుకుని ఎమ్మెల్యేగా గెలిచిన పొదెం వీరయ్య మొదటి నుంచి కాంగ్రెస్ వాది.ఎప్పుడూ పార్టీ ఫిరాయించలేదన్నారు.కాంగ్రెస్ సిద్ధాంతాలకు కట్టుబడి ఎన్ని అడ్డంకులు ఎదురైనా, గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఎన్ని ప్రలోభాలకు గురి చేసిన కాంగ్రెస్ పార్టీని వీడకుండా కరుడగట్టిన కాంగ్రెస్ వాదిగా ప్రజల కోసం, కార్యకర్తల కోసం పార్టీ బలోపేతం కోసం కృషిచేసిన గిరిజన ఆదివాసీ ముద్దుబిడ్డ పొదెం వీరయ్య కు ఎమ్మెల్యే కోటాలోఎమ్మెల్సీ పదవి ఇచ్చి గిరిజన శాఖ మంత్రిగా నియమించాలని యువజన కాంగ్రెస్ తరపున ఏఐసీసీ, పీసీసీ ప్రతినిధులకు విజ్ఞప్తి చేశారు. మాజీ డీసీసీ అధ్యక్షుడు వనమా వెంకటేశ్వరరావు తీరుతో పార్టీ చిన్నాభిన్నం అయితే జిల్లా వ్యాప్తంగా ఉన్న నాయకులను ఏకతాటిపై నిలిపిన పొదెం వీరయ్య మిత్రపక్షమైన సిపిఐ వల్లే ఓటమి పాలైన విషయం అందరికి తెలుసునని, ఎవరెన్ని కుట్రలు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆయన పార్టీ కోసం చేసిన సేవలు గుర్తించి ఇకనైన ఆయనకు ఎమ్మెల్సీ పదవి ఇచ్చి క్యాబినెట్ లో గిరిజన శాఖ మంత్రిగా నియమించాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఉపాధ్యక్షులు బర్గాడి సన్నీ , భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనరల్ సెక్రెటరీ చంద్రాల సుధీర్,యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి అజయ్ భద్రాచల అసెంబ్లీ నియోజకవర్గం అధ్యక్షులు ఎడారి ప్రదీప్ యూత్ కాంగ్రెస్ నాయకులు ప్రశాంత్ సాయి.తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహ ప్రతిష్ట స్థల ఆవరణలో ట్రాన్స్ఫార్మర్,స్తంభాలు తొలగింపు

ప్రజా గొంతుక/వరంగల్ జిల్లా/ప్రతినిధి(నవీన్)



35వ డివిజన్ శివనగర్ లో అంబేద్కర్ విగ్రహం ప్రతిష్ట జరపబడే స్థలంలో అడ్డుగా ఉన్నటువంటి కరెంటు ట్రాన్స్ఫార్మర్ మరియు కరెంటు స్తంభాలు తొలగించే విషయమై మన స్థానిక కార్పొరేటర్ సోమిశెట్టి ప్రవీణ్ వచ్చి ఈ యొక్క ప్రదేశాన్ని పరిశీలించడం జరిగింది.వెంటనే ఏఈ కి మరియు డిఈ కి సమాచారం ఇచ్చి సమస్య వివరించడం జరిగింది.వెంటనే ఏ ఈ డి ఈ లు సానుకూలంగా స్పందించి విగ్రహ ప్రతిష్ట స్థల ఆవరణలో ఉన్నటువంటి ట్రాన్స్ఫార్మర్,స్తంభాలు తొలగించవలసిందిగా ఆదేశాలు జారీ చేయడం జరిగింది.అలాగే కార్పొరేటర్ సోమిశెట్టి ప్రవీణ్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ లో ని గ్రీవెన్స్ సెల్ లో కూడా ఫిర్యాదు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# 'నాలుగు నెలలు నిద్రపోయి..ఇప్పుడు పిట్టకథలా?'

యూత్ కాంగ్రెస్ రాష్ట్ర లీగల్ సెల్ చైర్మన్ వి.చత్రు నాయక్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-



త్వరలో తెలంగాణ సీఎం మారడం ఖాయమంటూ మాట్లాడిన బీజేఎల్పీ నేత మహేశ్వర్ రెడ్డి పై యూత్ కాంగ్రెస్ రాష్ట్ర లీగల్ సెల్ చైర్మన్ వి.చత్రు నాయక్ మండిపడ్డారు. నాలుగైదు నెలలపాటు నిద్రపోయి..ఇప్పుడు మళ్లీ మీడియా ముందు పిట్టకథలు చెబుతున్నాడని ధ్వజమెత్తారు.'సినిమా స్క్రిప్ట్ తయారు చేసుకుని చిట్ చాట్ ల పేరుతో చెత్త వాగుడు వాగుతున్నాడు. డిసెంబర్ లో ముఖ్యమంత్రి మారుతాడని,మీనాక్షి నటరాజన్ అందుకోసమే వచ్చారని కట్టు కథలు చెపుతున్నాడు. మహేశ్వర్ రెడ్డి పరిస్థితి గురివింద గింజలా ఉంది. తన కింద ఉన్న నలుపు ను ఆయన చూడలేకపోతున్నాడు. సొంత పార్టీలో ఎమ్మెల్యేలు,ఎంపీల మధ్య ఉన్న అసంతృప్తులు ఆయనకు కనిపించడం లేదు. గెలిచిన 8 మంది ఎమ్మెల్యేల్లో రాజాసింగ్ అసలు మీ పార్టీ ఆఫీసు వైపు కూడా రావడం లేదు. నా పైన కుట్ర చేస్తున్నారని, పార్టీ నుంచి వెళ్లిపోమ్మంటే పోతానని ఆయన బహిరంగంగానే చెపుతున్నారు. ఇద్దరు ముగ్గురు ఎమ్మెల్యేలు మహేశ్వర్ రెడ్డి మోహం చూడటానికి కూడా ఇష్టపడటం లేదు. ఇక మీ ఎంపీలు ఎవరి దుకాణం వాళ్లే పెట్టుకున్నారు. పార్టీ అధ్యక్ష పదవి కోసం కొట్టుకుచస్తున్నారు.. ఈటెల రాజేందర్ ది ఒక దారి, రఘునందన్ రావు ది మరో దారి, ఇక ధర్మపురి అర్వింద్ ఎటో తెలియనే తెలియదు...బండి సంజయ్ ఏం మాట్లాడుతాడో తెలియదు. నీ పార్టీలో ఇన్ని లొసుగులు పెట్టుకుని నువ్వు మా ముఖ్యమంత్రి గురించి, మంత్రుల గురించి మాట్లాడుతవా..? , మహేశ్వర్ రెడ్డి... నువ్వు చిలుక జోస్యం ఆపకపోతే నీ భవిష్యత్తు గురించి మేం చెప్పాల్సివస్తుంది జాగ్రత్త.. సీఎం రేవంత్ రెడ్డి 18 గంటలు కష్టపడుతు రాష్ట్రాన్ని గాడిలో పెట్టడానికి ప్రయత్నం చేస్తున్నారు.బీఆర్ఎస్ అప్పనంగా రాష్ట్రాన్ని దోచుకున్నా బీజేపీ పట్టించుకోలేదు. కేంద్రం నుంచి రాష్ట్రానికి నిధులు తీసుకురాకుండా విమర్శలు చేస్తారా. ప్రభుత్వం పైన ఓర్వ లేక ఈర్ష తో ప్రభుత్వంపైన మాట్లాడుతున్నారు. గోతికాడ నక్కలా బీఆర్ఎస్ తరహాలో బీజేపీ వ్యవహరిస్తోంది.'అంటూ యూత్ కాంగ్రెస్ రాష్ట్ర లీగల్ సెల్ చైర్మన్ వి.చత్రు నాయక్ విమర్శించారు.

# ఉమ్మడి వరంగల్ జిల్లాలో మార్చ్ 5వ తేదీ నుంచి ఇంటర్మీడియట్ పరీక్షలు

పరీక్షలు రాస్తున్న విద్యార్థిని విద్యార్థులకు ఆల్ ది బెస్ట్ వరంగల్ తూర్పు బిఆర్ఎస్ పార్టీ 41వ డివిజన్ ఇంచార్జ్ తుమ్మరపల్లి రమేష్ ప్రజా గొంతుక/వరంగల్ జిల్లా/ప్రతినిధి(నవీన్):

మార్చి 5వ తేదీ నుంచి ఇంటర్మీడియట్ పరీక్షల సమయం కాబట్టి ఎటువంటి ఒత్తిడి గురి కాకుండా ప్రతి ఒక్కరూ బాగా చదివి సరైన సమయానికి పరీక్ష కేంద్రాలకు జాగ్రత్తగా వెళ్లి పరీక్షలు బాగా రాసి మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను.



# విద్యార్థులకు ఆల్ ది బెస్ట్

- ఇంటర్మీడియట్ విద్యార్థులకు శుభాశిస్సులు- ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్



బుధ వారం నుంచి ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు ప్రారంభం కానున్న నేపథ్యంలో పరీక్షలు వ్రాసే మునుగోడు నియోజకవర్గ విద్యార్థిని, విద్యార్థులకు మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆల్ ది బెస్ట్ చెప్పారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇంటర్మీడియట్ పరీక్షలు రాసే విద్యార్థిని విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో రాయాలని మీరు కష్టపడి చదివిన దాన్ని ఇష్టంతో రాసి మంచి ఉత్తీర్ణత సాధించాలని కోరుకుంటున్నాను అని మీ మంచి భవిష్యత్తు కి ఇది పునాది లాంటిదని పరీక్షలు బాగా రాసి మీ తల్లిదండ్రులకు మంచి పేరు తెచ్చి వారి కలలను నిజం చేయాలని ఆకాంక్షించారు.అదే విధంగా మంచి ఉత్తీర్ణత సాధించి మ తల్లి తండ్రులకు, మీ అధ్యాపకులకు మంచి పేరు తీసుకరావాలన్నారు.



# ఇకనుంచి వెయిటింగ్ లిస్ట్ ప్రయాణికులకు జనరల్ బోగీలే

ప్రజా గొంతుక/వరంగల్ జిల్లా/ప్రతినిధి(నవీన్):

ఈ నెల 1 నుంచి అమల్లోకి వచ్చిన నిబంధనల ప్రకారం.. వెయిటింగ్ లిస్టో ఉన్న ప్రయాణికులు ఆ టికెట్లతో ఏసి బోగీలో ప్రయాణిస్తే,ఆ రైలు ఎక్కడి నుంచి ప్రారంభమైందో అక్కడి నుంచి తదుపరి స్టేషన్ వరకు టికెట్ ఛార్జీని,రూ.440 ఫైన్ను చెల్లించాలి.స్లీపర్ బోగీల్లో ప్రయాణిస్తే రూ.250 జరిమానాతోపాటు,తదుపరి స్టేషన్ వరకు టికెట్ ఛార్జీని చెల్లించాలి.



# ఇంటర్మీడియట్ విద్యార్థులకు పరీక్షా సామాగ్రిని అందజేస్తున్న. ఎంఎస్ఎఫ్ ఇంచార్జ్ నల్ల శ్రీకాంత్ జాంభవ్.

ప్రజా గొంతుక న్యూస్ మార్చ్ 4, కొండమల్లేపల్లి.

దేవరకొండ నియోజకవర్గం లోని, బాయ్స్ హాస్టల్లో ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థులకు మార్చి 5వ తేదీ నుంచి వార్షిక పరీక్షలు జరుగుతున్నందున వారికి పరీక్ష రాయుటకు అవసరమైన సామాగ్రిని(పరీక్ష ప్యాడ్, రెండు పెన్నులు, పౌచ్, స్కేల్) అందజేస్తున్న, మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ దేవరకొండ నియోజకవర్గం ఇంచార్జ్ నల్ల శ్రీకాంత్ జాంభవ్ మాట్లాడుతూ విద్య ఒక్కటే మన జీవితాన్ని వెలుగులోకి తెచ్చే దీపం,మనకు జ్ఞానం మరియు సమర్థతను అందిస్తుంది. కేవలం చదవడం మాత్రమే కాకుండా, దానిని జీవితంలో ఎలా అన్వయించుకోవాలో నేర్పిస్తుంది, రాబోయే కాలంలో కాబోయే ఆఫీసర్స్ ఉన్నతమైన శిఖరాలకు ఎదగాలని,పరీక్షలను బాధ్యతతో రాయాలి కానీ భయంతో కాదు ఇంటర్మీడియట్ పరీక్షలు రాస్తున్న విధ్యార్థులందరికీ ...ఆల్ ది బెస్ట్ తెలిపారు, ఈ కార్యక్రమంలో ఎంఎస్ఎఫ్ దేవరకొండ మండల అధ్యక్షులు రోహిత్, గణేష్, కిషోర్, నాగేష్,శివకుమార్, శేఖర్, అన్వేష్ తదితరులు పాల్గొన్నారు.....

# రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ లో యువతకు ప్రాధాన్యతనిచ్చి అధిక నిధులు కేటాయించాలి. యూత్ డిక్లరేషన్ హామీలన్నింటిని అమలుచేయాలి.

ప్రజా గొంతుక న్యూస్ మార్చ్ 4, కొండమల్లేపల్లి.



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాబోయే వార్షిక బడ్జెట్ లో యువజన రంగానికి అధిక నిధులు కేటాయించాలని,యూత్ డిక్లరేషన్ హామీలను అమలు చేయాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేష్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.మంగళవారం రోజున కొండమల్లేపల్లి మండలకేంద్రంలో జరిగిన సమావేశంలో డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు నిరుద్యోగ యువతకు నిరుద్యోగ భృతి ఇస్తామని హమినిచ్చి అధికారంలోకి వచ్చి ఏడాది గడిచినా నిరుద్యోగ భృతి గురించి ఊసేత్తడం లేదని అన్నారు.రాబోవు వార్షిక బడ్జెట్ లో నిరుద్యోగ భృతి కి నిధులు కేటాయించాలని,యువతకు ఉపాధి అవకాశాలకు 1000 కోట్ల రూ, లతో యూత్ కార్పోరేషన్ ఏర్పాటు చేయాలని అన్నారు.అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ నియమాక నోటిఫికేషన్స్,పరీక్షల నిర్వహణకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ వేదికగా ఫిబ్రవరిలో జాబ్ క్యాలండర్ ను ప్రకటించినా ఇప్పటి వరకు అమలు చేయడం లేదన్నారు.రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేయకుండా లక్షలాదిమంది నిరుద్యోగుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ఉద్యోగ నియమకాలను చేపట్టాలన్నారు.ఉద్యోగాలు ఇచ్చేంతవరకు ప్రతినిరుద్యోగ యువతకు నిరుద్యోగ భృతి నాలుగువేల రూపాయలు ఇవ్వాలని అన్నారు.గత ప్రభుత్వం నిరుద్యోగ యువతను నిర్లక్ష్యం చేయడంతో తీవ్రమైన ఇబ్బందులుపడ్డారు.కాబట్టి కాంగ్రెస్ ప్రభుత్వం గత ప్రభుత్వం చేసిన తప్పులను చేయకుండా నిరుద్యోగ యువతకు పారదర్శకంగా ఉద్యోగాల నియమకాలు చేపట్టాలన్నారు.యూత్ డిక్లేరేషన్ హామీలన్నింటిని ప్రభుత్వం అమలు చేయాలన్నారు.ఈ సమావేశంలో ఎస్.ఎఫ్.ఐ మాజీ జిల్లా ఉపాధ్యక్షుడు రామావత్ లక్ష్మణ్ నాయక్ ,పెద్ది శివ తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు24గంటలుకరెంటుఇవ్వాలి.

బిఆర్ఎస్ జిల్లా నాయకులు బండారి సునంద్.

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ జోగులాంబ గద్వాల జిల్లా:



జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో బిఆర్ఎస్ జిల్లా నాయకులు బండారి సునంద్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గద్వాల జిల్లా ప్రాంతంలో కరెంటు అన్ని మండలాలలో 12 గంటలు మాత్రమే వస్తుంది మిగతా 12 గంటలు రావడం లేదు అన్నారు.వేసవికాలం కాబట్టి రైతులకు 24 గంటలు కరెంటు ఇవ్వడం వలన రైతులు పంటకు నీళ్లు అందే అవకాశం ఉంది కాబట్టి 24 గంటలు కరెంటు వెంటనే రైతుకు అందజేయాల్సిందే అని ఆయన అన్నారు.ఈ ప్రభుత్వంలో రైతుల గోస ఏందో ఇప్పటికైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దీనిపైన స్పందించాల్సిన అవసరం ఉంది అన్నారు. అలాగే కాలువలకు కూడా నీరు పారడం లేదు మరియు కరెంటు కూడా లేకపోతే బోర్లులో నుండి ఏ విధంగా నీళ్లు వస్తాయో ఒకసారి పునరా ఆలోచన చేసి వెంటనే రైతుకు 24 గంటలు తక్షణమే కరెంటు ఇవ్వాలి అని జిల్లా నాయకులు బండారి సునంద్ డిమాండ్ చేస్తూ..ఈ వేసవి కాలంలో నీళ్ల ఇబ్బంది ఉన్నది కావున వెంటనే రైతులకు 24 గంటలు కరెంటు ఇవ్వాల్సిందే అని అన్నారు.గత ప్రభుత్వంలో బీఆర్ఎస్ ప్రభుత్వంలో కేసీఆర్ 24 గంటల కరెంటు ఇచ్చి రైతులాను ఆదుకున్నారు అన్నారు. ఇప్పుడున్న ప్రభుత్వం రైతులకు రెండు సీజన్ల కంటే ఎక్కువ ఇవ్వలేకపోతున్నారు రైతులు కూడా పండించలేక పోతున్నారు ప్రజాపాలనలో రైతుకు గోసనే మిగిల్చింది కానీ రైతు రాజుగా కావడం చూడలేదు.రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజా పాలన కాదు రైతు ఆత్మహత్య చేసుకునే పాలన అని ఆయన అన్నారు.

# బాల్య మిత్రుడికి అండగా నిలచిన మిత్ర బృందం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



తరాలు మారినా మారనిది స్నేహమే.1990-91 మిత్ర బృందం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం స్నేహం ఎంతో మధురమైనది. స్నేహానికి లింగ వయోభేదం ఉండదు.ఎన్ని తరాలు మారినా మారనిది స్నేహం ఒక్కటే. అందుకే 1990 -91 వ సంవత్సరంలో 10 వ తరగతి చదివిన మిత్ర బృందం స్నేహమేరా జీవితం స్నేహమేరా శాశ్వతం అంటూ బాల్య మిత్రుడికి అండగా నిలిచారు.వివరాల్లోనికి వెళ్తే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలంలోని మారుమూల గిరిజన ఉంజుపల్లి గ్రామానికి చెందిన ఇర్ప ముత్తయ్య కు చెందిన పూరిల్లు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల పూర్తిగా కాలి బూడిదయయింది. దీనికి తోడు రెండు నెలల క్రితం మూలిగే నక్క మీద తాటిపండు పడ్డ చందంగా ఒక యాక్సిడెంట్ లో కాలు విరిగింది.దాంతో అతడు పూర్తిగా మంచానికే పరిమితమయ్యాడు.రేక్కాడితే గాని డొక్కాడని ఆ నిరుపేద యొక్క హీన స్థితిని చూసి చలించిన మిత్రబృందం మేమున్నామంటూ ముందుకు వచ్చారు. బాల్య మిత్రుడికి తక్షణ సాయంగా 25 వేల రూపాయలతో ఇంటి నిర్మాణానికి కావాల్సిన సిమెంటు రేకులు సిమెంటు సిమెంటు స్తంభాలు అందించి స్నేహమంటే ఇదేరా అంటూ 1990-91 పదవ తరగతి మిత్రబృందం ఆపదలో ఉన్న స్నేహితుడికి అండగా నిలిచారు. ఆపదలో ఉన్న మిత్రుడికి అండగా నిలిచిన ఆ మిత్ర బృందానికి గ్రామస్తులు మరియు పలువురు అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బత్తల వెంకటేశ్వర్లు.పున్నం రామకృష్ణ.ఎడారి సత్యనారాయణ.హర్షవర్ధన్ వందే త్రిమూర్తులు గుంటుపల్లి రవి.కొంగూరి వెంకటేశ్వర్లు.దొమల రాజేశ్వరి. సమంతకమణి.తడికల రాజు. తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలకు సమయానుకూలంగా బస్సులునడపాలి

పల్లెల నుండి పట్టణాల వరకు పరీక్షల సమయానుకూలంగా బస్సులు నడపాలి ఇంటర్మీడియట్ పరీక్షలు అయిపోయేంతవరకు విద్యార్థులకు ప్రత్యేక బస్సు సౌకర్యాలు కల్పించాలి/తిగుళ్ళ శ్రీనివాస్ ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్



భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ చౌటుప్పల్ మండల కమిటీ ఆధ్వర్యంలో డిపో మేనేజర్ కి వినతిపత్రం అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి తిగుళ్ళ శ్రీనివాస్ మాట్లాడుతూఈనెల 05 నుండి జరుగుతున్న ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు పరీక్షా కేంద్రాలకు సమయానుగుణంగా బస్సులు గ్రామాల నుండి పట్టణాల వరకు నడపాలన్నారు కనీసం కొన్ని గ్రామాలకు బస్సు సౌకర్యం ఉన్న రానట్టి పరిస్థితి ఉన్నది ప్రభుత్వం వెంటనే ఇది సరి చేయాలన్నారు పరీక్షలను దృష్టిలో ఉంచుకొని విద్యార్థులు ఇబ్బందులు పడకుండా పరీక్షలు అయిపోయేంతవరకు అన్ని గ్రామాలకు పరీక్షల సమయానుకూలంగా మరిన్ని బస్సులు నడపాలని అదేవిధంగా రోడ్లపై ఎక్స్ప్రెస్ ఆర్డినరీ బస్సులు కూడా ఆపాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల ఉపాధ్యక్షులు వరుణ్ నాయకులు నందు,అఖిల, గ్రీష్మ, తదితరులు పాల్గొన్నారు.

# .గద్వాలకోట,లింగంబావిస్టెప్‌వెల్‌ను పునరుద్ధరించి

వీటిని సుందరీకరణ చేపట్టి ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలని, జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ అధికారులను ఆదేశించారు.

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / జోగులాంబ గద్వాల జిల్లా :







గద్వాలజిల్లాకేంద్రంలోనిగద్వాలకోట,లింగంబావి స్టెప్‌వెల్ ను అదనపు కలెక్టర్ లక్ష్మి నారాయణతో కలిసి సందర్శించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, చారిత్రక కట్టడాలను పునరుద్ధరించి భవిష్యత్ తరాలకుఅందించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. గద్వాలకోటను పర్యాటక ఆకర్షణగా అభివృద్ధి చేయడానికి అవసరమైన మరమ్మతులు,శుభ్రత చర్యలు, భద్రతా ఏర్పాట్లు చేపట్టాలని సూచించారు. గద్వాలకోట, లింగమ్ బాయి స్టెప్‌వెల్ పునరుద్ధరణ కోసం సమగ్ర ప్రాజెక్ట్ నివేదిక, డిపిఆర్‌ఓ తయారుచేయాలని ఆర్కిటెక్ట్‌ను ఆదేశించారు. కట్టడాన్ని స్థిరంగా నిలిపేందుకు సరైన నిర్మాణ ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. లింగంబావి స్టెప్‌వెల్ పునరుద్ధరణలో భాగంగా ప్రదేశం ఆకర్షణీయంగా మారేందుకు ల్యాండ్‌స్కేపింగ్ పనులు చేపట్టాలని సూచించారు. రైలింగ్ ఫెన్సింగ్ ఏర్పాటు చేసి భద్రతను పెంచాలని, అలాగే రోజువారీ శుభ్రత, నీటి పరిశుభ్రత కచ్చితంగా పాటించాలని అధికారులను ఆదేశించారు. ఈ చర్యలు పురాతన నీటి నిల్వ వ్యవస్థను రక్షించడంతో పాటు,శుభ్రతను పెంచి మంచి పర్యావరణాన్ని అందిస్తాయని అన్నారు.ఈ పునరుద్ధరణ పనులు ప్రాంతీయ వారసత్వ సంరక్షణ,నీటి వనరుల మెరుగుదల, పర్యాటక అభివృద్ధికి దోహదం చేస్తాయని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ దశరథ్, ఆర్కిటెక్ శ్రీ లేక,వర్డ్ ఆఫీసర్స్ ,మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మహేశ్వర్ రెడ్డి రాజకీయాలు మానుకొని చిలక జోస్యం చెప్పుకో

వరంగల్ జిల్లా యువజన కాంగ్రెస్ నాయకుడు కలకోట్ల యాకూబ్

ప్రజా గొంతుక/వరంగల్ జిల్లా/ ప్రతినిధి(నవీన్):



బిజెపి నేత మహేశ్వర్ రెడ్డి సీఎం మార్పుపై చేసిన వ్యాఖ్యలను కొట్టిపారేస్తున్నట్లు వరంగల్ జిల్లా యువజన కాంగ్రెస్ నాయకుడు కలకోట్ల యాకూబ్ తెలిపారు.తెలంగాణకు ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి మరో 10 సంవత్సరాలు ప్రజా పాలన అందిస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు బిజెపిలో అధ్యక్ష పదవి పై రభస మొదలైందని అందుకే గోషా మహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ కు పొమ్మన లేక పొగ పెడుతున్నారని దుయ్యపట్టారు మహేశ్వర్ రెడ్డి రాజకీయాలు మానుకుని చిలక జోస్యం చెప్పుకుంటే మంచిదన్నారు.సీఎం రేవంత్ రెడ్డి పై మరోసారి నోరు జారితే మీ నియోజకవర్గ ప్రజలు రానున్న రోజుల్లో నిన్ను చిలక జోష్యానికే పరిమితం చేస్తారని కలకోట్ల యాకుబ్ పేర్కొన్నారు.



# బిజ్వారం లో హెడ్ మాస్టర్ సుందరాజ్ పదవీ విరమణ.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపిడిఓ కార్యాలయం సూపరింటెండెంట్ నర్సన్న,

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ జోగులాంబ గద్వాల జిల్లా:

సమాజంలోఅత్యున్నతమైన, వృత్తి ఉపాధ్యాయ వృత్తి – అందుకు కొలమానం ఏ వృత్తి సాటిరాదు అని సూపరింటెండెంట్ ఎంపీడీఓ నరసన్న అన్నారు.మల్దకల్ మండలం పరిధిలోని బిజ్వారం గ్రామంలో బీసీ కాలనిలోని ప్రాథమిక ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ప్రధానోపాధ్యాయుడు సుందరాజ్ పదవీ విరమణ కార్యక్రమ మహెూత్సవానికి మల్దకల్ ఎంపీడీఓ కార్యాలయ సూపరింటెండెంట్ నర్సన్న,గాయకుడు బిజ్వారం ఎస్.తిరుమలేష్ పాల్గొని,పదవీ విరమణపొందినప్రధానోపాధ్యాయుడు సుందరాజ్ ని శాలువతో పూలమాలతో ఘనంగా సన్మానించారు.

# మండల పరిషత్ కార్యాలయం రికార్డుల పరిశీలన

వలిగొండ మార్చి 4 ప్రజా గొంతుక ప్రతినిధి



వలిగొండ మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయమును మంగళవారం.జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్మాణాధికారి శోభారాని మండల పరిషత్ కార్యాలయం సందర్శించి, కార్యాలయం రికార్డ్స్ పరిశీలించినారు మరియు అన్ని శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించినారు. ముఖ్యంగా త్రాగునీటి సమస్య, 2025 -26 సంవత్సరంలో చేపట్టబడు గ్రామ పంచాయతీల, మండల యాక్షన్ ప్లాన్ తయారీ గురించి వివరించారు. అనంతరం నాగారం గ్రామ పంచాయతీ లో పాఠశాల సందర్శించి నారు. ఇట్టి కార్యక్రమం లో ఎంపీడీఓ డి. జితేందర్ రెడ్డి ఎంపీవో కే దేశ్వర్ పి ఆర్ ఏ ఈ.కార్యాలయ పర్యవేక్షకులు, సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# చాకరిమెట్ల హుండీ లెక్కింపు.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్,మర్చి 4:



మెదక్ జిల్లా. శివంపేట మండలం, చిన్న గొట్టిముక్కుల గ్రామ సమీపంలోని గల శ్రీ సహకార ఆంజనేయ స్వామి వారి దేవస్థానములో 5 నెలల హుండీ లెక్కింపు చేయగా రూ. 5,75,876/- లు వచ్చినది. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ రంగారావు %స్త్రుతీబ%, సదరు దేవస్థానం ఫౌండర్ చైర్మన్ ఆంజనేయ శర్మ , ఈఓ శ్రీనివాస్, చిన్నగొట్టిముక్ల గ్రామస్థులు నారాయణ రావు, నర్సింగరావు, హరిసింగ్ నాయక్, నరహరి మరియు ఆలయ సిబ్బంది రామకృష్ణ,ప్రకాష్ చారి, నర్సింలు, భక్తులు, రాజ రాజేశ్వరి సేవ సమితి గ్రూప్ వారి ఆధ్వర్యంలో హుండి లెక్కింపు జరిగింది.

# టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ గెలుపు.బిజెపి శ్రేణుల సంబరాలు.

ప్రజా గొంతుక న్యూస్/సుల్తానాబాద్





ఉమ్మడి మెదక్ నిజామాబాద్ – అదిలాబాద్ – కరీంనగర్ ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికలలో నరేంద్ర మోడీ న్యాయకత్వాన్ని బలపరుస్తూ బిజెపి అభ్యర్థి మల్క కొమరయ్య ఘన విజయం సాధించిన సందర్భంగా సుల్తానాబాద్ పట్టణ , మండల శాఖ ఆధ్వర్యంలో సుల్తానాబాద్ మున్సిపాలిటీలోని తెలంగాణ చౌరస్తాలో పటాకులు కాల్చి, సీట్లు పంపిణీ చేసి బిజెపి శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పెద్దపల్లి జిల్లా బిజెపి అధ్యక్షులు కర్రే సంజీవరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భముగా కర్రే సంజీవ రెడ్డి మాట్లాడుతూ,ఉమ్మడి కరీంనగర్, అదిలాబాద్, నిజామాబాద్, మెదక్, జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా గెలుపొందిన మల్క కొమురయ్య కు అభినందనలు తెలియజేస్తూ... ఈవిజయంతో ఉపాధ్యాయ లోకంలో బిజెపి పై ఉన్న అపారమైన విశ్వాసం, నమ్మకం మరింత బలపడింది. ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేసిన ఏకైక పార్టీ బిజెపి మాత్రమే కాగా, మిగతా పార్టీలు పోటీ చేయడానికి కూడా ధైర్యం చేయలేక పోయాయి. 317జీవో కోసం అచంచలమైన సంకల్పంతో లాఠీలను ధైర్యంగా ఎదుర్కొని పోరాడిన ప్రతి బిజెపి తెలంగాణ కార్యకర్తకు ఈ విజయం అంకితం అన్నారు. బిజెపికి సదా అండగా నిలిచిన తెలంగాణ ఉపాధ్యాయ కుటుంబానికి నిత్యం శ్రమించిన బిజెపి పార్టీ కార్యకర్తలకు ఈ విజయం అంకితం. ఈ విజయంతో పెద్దపల్లి అసెంబ్లీ, జిల్లాలో, మండలంలో, గ్రామాల్లో కాషాయ హావ మొదలైందని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో బిజెపి పార్టీ తరుపున పోటీ చేసి అధిక స్థానాలను గెలుచుకోవడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సుల్తానాబాద్ మున్సిపాలిటీ బిజెపి అధ్యక్షులు కూకట్ల నాగరాజు, మండల అధ్యక్షులు కందుల శ్రీనివాస్, సీనియర్ జిల్లా నాయకులు కడారీ అశోక్ రావు, సౌదరి మహేందర్ యాదవ్, కొమ్ము తిరుపతి యాదవ్, నాగుల మల్యాల తిరుపతి, వేగోలపు శ్రీనివాస్ గౌడ్, కామని రాజేంద్రప్రసాద్, లంక శెంకర్, కొల్లూరి కుమార్, ఇగురం రామస్వామి, ఎనగందుల సతీష్, గజభింకర్ పవన్, పల్లె తిరుపతి, శేకర్ మాస్టర్, భాగ్యలక్ష్మి, కొల్లూరి సంతోష్, కందునూరి కుమార్, బుర్ర సతీష్, వల్స సాయి కిరణ్, ఏళ్ళంకి రాజు, గుడ్ల వెంకటేష్, బూసరపు సంపత్, మహేష్ పటేల్, తోర్రికొండ సుధాకర్, వేముల శ్రీనివాస్, కొత్తిరెడ్డి అరవింద్ రెడ్డి, కోయ్యాడ శ్రీకాంత్, సాయి కుమార్, మనోహర్, ప్రశాంత్, ఈశ్వర్, రాజిరెడ్డి, శ్రీనివాస్ పటెల్ తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కార్యదర్శిగా గజ్జి శంకర్

ప్రజా గొంతుక ప్రతినిధి / శాయంపేట మార్చి 04 :



హనుమకొండ జిల్లా శాయంపేట మండలం తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కార్యదర్శిగా పత్తిపాక గ్రామానికి చెందిన గజ్జి శంకర్ నియమితులయ్యారు.ఈ మేరకు ఆయనకు నియామక పత్రాన్ని అందజేశారు.రాష్ట్ర కార్యదర్శిగా నియమించిన తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు చీమ శ్రీనన్న, ఉమ్మడి వరంగల్ జిల్లా కన్వీనర్ నందగిరి రజినీకాంత్, ఉమ్మడి వరంగల్ జిల్లా డైరెక్టర్ చిలువేరు రమేష్, జిల్లా కన్వీనర్ పొడిశెట్టి గణేష్ తదితరులకు శంకర్ కృతజ్ఞతలు తెలియజేశారు.

# కామ్రేడ్ రవన్న 9 వ వర్ధంతి సభను విజయవంతం చేయండి

**ప్రజా గొంతుక మార్చి 4 అశ్వరావుపేట నియోజకవర్గం ప్రతినిధి**




సిపిఐ ఎం ఎల్ మాస్ లైన్ ములకలపల్లి అన్నపరెడ్డి పల్లి సంయుక్త మండల కమిటీ పిలుపు ఆధ్వర్యంలో మార్చి తొమ్మిదోవ తేదీన ఖమ్మంలో జరిగే,కామ్రేడ్ రాయల సుభాష్ చంద్ర బోస్ తొమ్మిదోవ వర్ధంతి సభను విజయవంతం చేయాలని,సిపిఐ ఎం ఎల్ మాస్ లైన్ రాష్ట్ర కమిటీ ముద్రించిన పోస్టర్లను మంగళవారం మండల కేంద్రం లో ఆవిష్కరించడం జరిగింది.ఈ సందర్భంగా సిపిఐ ఎం ఎల్ మాస్ లైన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు నూపా భాస్కర్,అఖిల భారత ఐక్య రైతు సంఘం ఏ.ఐ.యు.కె.ఎస్ జిల్లా కార్యదర్శి కల్లూరి కిషోర్ లు మాట్లాడుతూ.మితవాద,అతి వాదాలకు వ్యతిరేకంగా ప్రజాపంథా కై,పోరు నడిపిన కామ్రేడ్ రాయల సుభాష్ చంద్రబోస్ రవన్న తొమ్మిదవ వర్ధంతి సభను,రవన్న మెమోరియల్ ట్రస్ట్ మరియు సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో మార్చి తొమ్మిదోవ తేదీన ఉదయం పదకొండు గంటలకు ఖమ్మంలో రామనర్సయ్య విజ్ఞాన కేంద్రంలో జరుగుతుందని.అందుకు ములకలపల్లి మండలంలోని రైతులు,కూలీలు,యువకులు,విద్యార్థులు,కార్మికులు,ప్రజా స్వామిక వాదులు,అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.మంగళవారం ములకలపల్లిలో జరిగిన పోస్టర్ ఆవిష్కరణ సందర్భంగా వారు మాట్లాడుతూ,కామ్రేడ్ రాయల సుభాష్ చంద్రబోస్ రవన్న రెండు తెలుగు రాష్ట్రాల విప్లవోద్యమ నాయకుడిగా,ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి గా ఆ తర్వాత సిపిఐ ఎం ఎల్ మాస్ లైన్ పార్టీకి రాష్ట్ర కార్యదర్శి గా,దాదాపు రెండున్నర దశాబ్దాలకు పైగా రాష్ట్ర కార్యదర్శిగా పనిచేశాడని వారు తెలిపారు.కేంద్ర కమిటీ నాయకునిగా ఉండి ఖమ్మం,వరంగల్,పశ్చిమగోదావరి ఏజెన్సీ ఉద్యమానికి దశాబ్దాల కాలం పాటు నాయకత్వం వహించి తీవ్ర కృషి ని కొనసాగించాడని వారు తెలిపారు.ఆనాడు పార్టీ తనకు అప్పగించిన ఏజెన్సీ దళాల రక్షణకు,వాటిని నిలబెట్టుటకు శత్రుదాడులను ఎదుర్కొని దళాలను ఉద్యమాన్ని,నిలబెట్టడానికి తన జీవిత కాలమంతా కృషి చేశాడని,అలాగే మైదాన ప్రాంత ఉద్యమ అండదండలు లేకుండా ఏజెన్సీ ఉద్యమం నిలబడదని విశ్వసించి మైదాన ప్రాంత ఉద్యమ నిర్మాణానికి తీవ్రకృషి చేశాడని వారు తెలిపారు.పార్టీలో 1980 నుంచి కామ్రేడ్ డివికె,వివి ల నాయకత్వంలో అతివాద,అవకాశవాద పంథా కు వ్యతిరేకంగా అంతర్గత పోరాటం జరిగిందని,సరైన ప్రజాపంథా కోసం విప్లవో ద్యమాన్ని సరైన దిశలో నడిపేందుకు అవసరమైన యోగం ఎత్తుగడల కోసం కూడా అంతర్గత పోరాటం నడిచిందని వారు తెలిపారు.ఈ అంతర్గత పోరాటంలో కామ్రేడ్ రవన్న దృఢంగా నిలబడ్డాడని వారు తెలిపారు.రాష్ట్రంలో మెజారిటీ ఉద్యమాన్ని తమ వెనుక నిలబెట్టుకోవడమే కాకుండా ఆ ఉద్యమాన్ని సంఘటీతం చేసుకుంటూ రాష్ట్రంలో ప్రజాపంథా కు రాజకీయ సైద్ధాంతిక,నిర్మాణ గుర్తింపును తెచ్చారని తెలిపారు.13 సంవత్సరాల సమీక్షలో గానీ,20 సంవత్సరాల సమీక్షలో గాని,జరిగిన తప్పుల నుంచి నేర్చుకొని విలువైన పాఠాలతో ప్రజాపంథా లో పట్టా లెక్కించారని అన్నారు.1969 లో రవన్న డిగ్రీ చదువుని వదిలేసి,ఎస్ఎఫ్ లో కామ్రేడ్ బత్తుల వెంకటేశ్వరరావుతో పనిచేస్తూ ఆ తరువాత 1970,72 ప్రాంతం నాటికి రహస్య జీవితంలోకి వెళ్ళాడని,50 సంవత్సరాల పాటు రహస్య జీవితం గడుపుతూనే పార్టీ రాష్ట్ర కమిటీ సమావేశంలో 2016 మార్చి 9న బ్రెయిన్ స్ట్రోక్ కు గురై అమరుడయ్యాడని వారు తెలిపారు.నిజామాబాదు జిల్లా నుండి తూర్పుగోదావరి జిల్లా వరకు ఏజెన్సీ,మైదాన ఉద్యమంలో ఆయన చేసిన కృషి,పట్టుదల,మెలకువ,ఉద్యమాన్ని నిలబెట్టడంలో ఓపికతో కూడిన కృషి ఎంతో విలువైనదని తెలిపారు.కామ్రేడ్ రవన్న 1969 70 ప్రాంతంలో ఆనాడు చార్ మంజుందార్ లైన్ లో కొంత కాలం పనిచేశారని,ఆ తర్వాత 1972 నాటికి ఆచరణ క్రమంలో దానిని అతివాద పంథాగా గుర్తించాడని తెలిపారు.ఆ పంథా నుంచి బయటకు వచ్చి ప్రజా పంథాలో విప్లవోద్యమ నిర్మానం జరగాలని భావించి,కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి,రామ నర్సయ్య, గద్దం వెంకటరామయ్య తదితరులతో కలిసి పనిచేయడం ఆరంభించాడని ఎక్కువకాలం గా ఏజెన్సీ బాధ్యతలే తీసుకున్నాడని తెలిపారు.నేడు సమాజంలో అన్ని రంగాల్లో పెట్టుబడిదారివ్యవస్థ నియంత్రిస్తుందని,సరుకుల మార్కెట్ సమాజాన్ని,మనుషుల మస్తిష్కాలను ముంచి వేస్తున్నారని తెలిపారు.దేశంలో పెట్టుబడుదారులను ప్రశ్నించే వారిని లేకుండా చేస్తున్నదని తెలిపారు.ఈ సభలో కామ్రేడ్ రవన్న స్మారక ప్రసంగ పాఠాలు ఉంటాయని,ఫాసిజం – వర్గ వైరుధ్యాలు అను అంశం పై,విద్యా పరిరక్షణ కమిటీ జాతీయ నాయకులు టి రమేష్,పట్నాయక్ ప్రసంగిస్తారని,మాస్ లైన్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కెచ్చల రంగారెడ్డి అధ్యక్షత వహిస్తారని,మను స్మృతి – మార్కెట్ సంస్కృతి అంశంపై సీనియర్ పాత్రికేయ సంపాదకులు కే.సతీష్ చందర్ ప్రసంగిస్తారని,మాస్ లైన్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు కే రమ,అధ్యక్షత వహిస్తారని,రవన్న జీవితము సైదాంతిగా కృషి అనే అంశం పై మాస్ లైన్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కేజీ రామ చందర్ ప్రసంగిస్తారని,రవన్న మెమోరియల్ ట్రస్టు చైర్మన్ గుర్రం అచ్చయ్య అధ్యక్షత వహిస్తారని వారు తెలిపారు.కనుక మార్చి 9వ తేదీన జరిగే రవన్న 9 వ వర్ధంతి సభకు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ మండల కార్యదర్శి కొర్సా రామకృష్ణ,మండల నాయకులు సాత్రబోయిన వెంకటేశ్వరావు,కారం వెంకటేశ్వర్లు, టి యు సి ఐ ఏరియా కమిటీ సభ్యుడు బత్తుల ఆంజనేయులు,గ్రామ నాయకులు కీసరి బాబురావు,సాత్రబోయిన సత్యనారాయణ,నూపా రవికిరణ్ మరియు కొర్సా ఆదిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# అక్షరాస్యత పై అవగాహన సదస్సు

ప్రజా గొంతుక పెబ్బేరు :

పెబ్బేరు మండల పరిధిలోని గుమ్మడం గ్రామంలో రిజర్వ్ బ్యాంక్ ఆధ్వర్యంలో స్థానిక తెలంగాణ గ్రామీణ బ్యాంకు ఆవరణలో అక్షరాస్యతపై సెంటర్ ఫర్ ఫైనాన్షియల్ లిటరసి అనే నాన్ గవర్నమెంట్ ఆర్గనైజేషన్ ఖాతాదారులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రజల యొక్క ఆర్థిక అవసరాలను తీర్చడంలో బ్యాంకులో ప్రాముఖ పాత్ర వహిస్తాయని, అలాగే డిపాజిట్లు, రుణాలు, ప్రధానమంత్రి జీవనజ్యోతి భీమ పథకాలు, ఇటీవల కాలంలో పెరిగిన ఆర్థిక సైబర్ మోసాలు ఇలాంటి విషయాలపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గ్రామీణ బ్యాంకు మేనేజర్ దినేష్ కుమార్, ఫీల్డ్ ఆఫీసర్, సందీప్ రెడ్డి, క్యాషియర్ యాస్మిన్, రిజర్వు బ్యాంకు సీనియర్ కౌన్సిలర్ శశికళ, శివ, పెద్ద ఎత్తున ఖాతాదారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.





## ప్రజా పాలనకు పాటల నిరాజనంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు బండారి గంగాధర్.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్,మర్చి 4:

మెదక్ జిల్లా.శివంపేట మండలం, జిల్లా కాంగ్రెస్ నాయకులు ప్రముఖ సంఘా సేవకులు బండారి గంగాధర్ గారు రవీంద్ర భారతి స్టేడియంలో పాల్గొనడం జరిగింది . ప్రజా పాలన పాటల నిరంజనంలో ఎస్సీ వర్గీకరణకు చట్టబద్రత కల్పించి బిసి కులగన చేసినందుకు ఏపూరి సోమన్న కళాబృందం ఆధ్వర్యంలో మాదిగ అమరవీరుల చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది అలాగే కాంగ్రెస్ ప్రజా పాలనలో ప్రజలలోకి తీసుకపోవడానికి ఏపూరి సోమన్న గారు ఒక పాటను రిలీజ్ చేయడం జరిగింది.అలాగే ప్రజాపాలన వచ్చిన తర్వాత ప్రజా కార్యక్రమాలు చేసిన విధంగా ప్రజలలోకి తీసుకుపోయే విధంగా ఆ యొక్క పాటను రిలీజ్ చేసి ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సాంస్కృతిక సారథి చైర్మన్ వెన్నెల, మోత్కుపల్లి నర్సింలు,జేరిపోతుల పరుశు రాములు, జయరాజన్న పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## బోనకల్ పి హెచ్ సి ని 50 పడకల ఆసుపత్రి గా ప్రకటించాలి

సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు
ప్రజా గొంతుక న్యూస్ బోనకల్ ప్రతినిధి//మంద అశోక్



బోనకల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 50 పడకల ఆసుపత్రి గా ప్రకటించాలని సిపిఐ మండల కార్యదర్శి ఆనందరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం సిపిఐ మండల కార్యాలయంలో విలేకరుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆనందరావు మాట్లాడుతూ...మధిర నియోజకవర్గం లోని ముదిగొండ, ఎర్రుపాలెం మండల కేంద్రాల్లో 50 పడకల ఆసుపత్రులు మంజూరు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు విడుదల చేసిందని అన్నారు. ఒక్కో ఆసుపత్రి నిర్మాణానికి 22 కోట్ల రూపాయల ఖర్చు చేయనున్నట్లు తెలుస్తోందని అన్నారు. ముదిగొండ నుంచి ఖమ్మం కు కేవలం 10 కిలోమీటర్లు మాత్రమే ఉందని, పైగా ఖమ్మం ప్రధాన ఆసుపత్రి కూడా సమీప దూరంలో ఉందని తెలిపారు. ఎర్రుపాలెం నుంచి మధిరకు కేవలం 18 కిలోమీటర్లు ఉందని, పైగా మధిరలో 100 పడకల ఆసుపత్రి తో పాటు పలు రకాల ప్రైవేటు ఆసుపత్రులు అందుబాటులో ఉన్నాయన్నారు. బోనకల్ నుంచి ఖమ్మం కు 30 కిలోమీటర్ల పైగా ఉందని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకే వైద్యసేవనందిస్తుందన్నారు. పైగా మండల కేంద్రంలో కస్తూర్బా గాంధీ, సాంఘిక సంక్షేమ, మహాత్మ జ్యోతిరావు పూలే తదితర గురుకులాల వందలాది విద్యార్థిని, విద్యార్థులు, రైల్వే రిటైర్డ్ ఉద్యోగులు, శాంతి నిలయం మానసిక వికలాంగులు, దివ్య దయాల్ వృద్ధులు తదితర వర్గాల వారు మండల కేంద్రంలోనే ఉంటున్నారని అన్నారు. రాత్రిళ్ళు అనారోగ్యం గురి అయ్యేటువంటి వారికి మండల కేంద్రంలో ప్రైవేటు ఆసుపత్రి వైద్య సేవలు అందించేవారు కూడా లేకపోవడం, టీజీ ఎంసీ దాడులతో గ్రామీణ వైద్యులు కనీస ప్రథమ చికిత్స లు అందించక పోవడంతో మండల ప్రజలు మరింత భయాందోళ గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతోపాటు గురుకులాల్లో విద్య అభ్యసించేటువంటి విద్యార్థిని, విద్యార్థులు రాత్రిళ్ళు చిన్నచిన్న అనారోగ్య సమస్యలకు వైద్యం చేయించేందుకు ఉపాధ్యాయులు, సిబ్బంది నానా తంటాలు పడుతూ మానసికంగా ఆందోళన చెందుతున్నారని పేర్కొన్నారు. ఎన్నో ఏళ్లుగా వామపక్ష పార్టీల నాయకులు 50 పడకల ఆసుపత్రి కోసం పోరాటం చేస్తున్నారని గుర్తు చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క బోనకల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 50 పడకల ఆసుపత్రిగా మార్చేందుకు కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శులు జక్కుల రామారావు, ఆకెన పవన్ తదితరులు పాల్గొన్నారు.

## శుభలేఖలు పంచేందుకు వెళ్తూ అనంత లోకాలకు.

వలిగొండ మార్చి 4 ప్రజా గొంతుక ప్రతినిధి.



శుభలేఖలు పంచేందుకు వెళ్తూ అనంత లోకాలకు వెళ్లిన సంఘటన జరిగింది.కొడుకు పెళ్లికి శుభలేఖలు ఇచ్చేందుకు వెళ్లి తండ్రి మృత్యువాత పడ్డ సంఘటన మంగళవారం జరిగింది. ఎస్ఐ యుగేందర్ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం.. వలిగొండ మండలం అరూరుకు చెందిన బోగారం వెంకయ్య తన బంధువు రాందాస్ తో కలిసి గొల్లెపల్లిలో శుభలేఖలు పంచేందుకు వెళ్లారు. నాగారం దుర్గమ్మ గుడి వద్ద టిప్పర్ ఢీ కొట్టడంతో వెంకయ్య మృతి చెందగా రాందాస్ కు గాయాలు అయ్యాయి. రాందాస్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

## తడి పొడి హానికరమైన చెత్త మరియు సింగిల్ యూజ్ ప్లాస్టిక్ పై అవగాహన

ప్రజా గొంతుక ప్రతినిధి, కోరుట్ల



కోరుట్ల మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి ఆదేశాలతో స్వచ్ఛ-సర్వేక్షన్ 2024-25 లో భాగంగా మంగళవారం రోజున పట్టణంలోనీ పలు వార్డులలో ప్రజలకి మున్సిపల్ ఆధ్వర్యంలో పరిసరాల పరిశుభ్రత మరియు తడి చెత్త పొడి చెత్త, హానికరమైన చెత్త, మరియు 120 మైక్రాన్ల కంటే తక్కువ మందం గల ప్లాస్టిక్ వాడకం నిషేధం పై వార్డు ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి మాట్లాడుతూ మీ ఇంటి నుండి వచ్చే వ్యర్థాలు తడి చెత్త, పొడి చెత్త వేరు చేసి, తడి చెత్త ఆకుపచ్చ డబ్బాలో,పొడి చెత్త నీలిరంగు డబ్బాలో వేరు చేసి మున్సిపల్ వాహనాలకు ఇవ్వాలని సూచించారు. తడి చెత్తను కంపోస్ట్ సెంటర్ కు తరలించి ఎరువుగా తయారు చేస్తామని,పొడి చెత్తను డి.ఆర్. సి. సి, సెంటర్ కు తరలిస్తామని అన్నారు. కావున పట్టణ ప్రజలు తడి చెత్త, పొడి, హానికార చెత్తను వేరు చేయుటకు ప్రజలందరూ సహకరించగలరని కోరారు.



## ఇంటర్మీడియట్ విద్యార్థులకుశుభాశీస్సులు

డాక్టర్ బి.ఆర్.కె అంబేద్కర్ తెలంగాణ సెక్రటేరియట్ అసోసియేషన్
జనరల్ సెక్రెటరీ ప్రేమ్ ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / హైదరాబాద్

ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు ప్రారంభం కానున్న నేపథ్యంలో పరీక్షలు రాసే విద్యార్థిని,విద్యార్థులకు డాక్టర్ బి.ఆర్.కె అంబేద్కర్ తెలంగాణ సెక్రటేరియట్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ ప్రేమ్ ఆల్ ది బెస్ట్ చెప్పారు.ఈ మేరకు ప్రకటన విడుదల చేశారు. ఇంటర్మీడియట్ పరీక్షలు రాసే విద్యార్థిని విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో రాయాలన్నారు. కష్టపడి చదివిన దాన్ని ఇష్టంతో రాసి మంచి ఉత్తీర్ణత సాధించాలని ఆకాంక్షించారు. ఇంటర్మీడియట్ భవిష్యత్తు పునాది లాంటిదని పరీక్షలు బాగా రాసి మీ తల్లిదండ్రులకు మంచి పేరు తెచ్చి వారి కలలను నిజం చేయాలన్నారు. అదే విధంగా అధ్యాపకులకు మంచి పేరు తీసుకురావాలన్నారు.

## పాముల సాంబశివరావు నాయకత్వం లో సిపిఎం పార్టీ లో పలు కుటుంబాలు చేరిక

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం సిపిఎం పార్టీ లో పలు కుటుంబాలు పాముల సాంబశివరావు నాయకత్వం లో సిపిఎం పార్టీ మండల అధ్యక్షులు మచ్చా రామారావు అధ్యక్షతన చేరారు. ఈ సందర్భంగా పాముల సాంబశివరావు మాట్లాడుతూ మండలం లో సిపిఎం పార్టీ చేస్తున్న పోరాటాలకు ఆకర్షితులై చేరమని కష్టజీవుల కోసం అహర్నిశలు పోరాటం చేసే పార్టీ సిపిఎం పార్టీ. భవిష్యత్తులో సిపిఎం పార్టీ చేసే ప్రజా పోరాటాల్లో భాగ్యస్వాములే ప్రజల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తామని తెలిపారు.మచ్చ రామారావు మాట్లాడుతూ పార్టీలో చేరిన పాముల సాంబశివరావు,బత్తుల రమాదేవి, బిర లక్ష్మి, కావిల్ల సమ్మక్క,కుటుంబాలకు సిపిఎం పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని చెప్పారు.ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు కారం నరేష్, పామారు బాలాజీ,పొడుపు గంటి సమ్మక్క,దొడ్డి హరినాగవర్మ,ఉడుగుల సరోన్, తదితరులు పాల్గొన్నారు.



## గంగమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి


ప్రజాగొంతుక (పాపన్నపేట మార్చ్ 3)

పాపన్నపేట మండలం చిత్రియాల్ గ్రామంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గంగమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో మంగళవారం నాడు మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే ఎం పద్మాదేవేందర్ రెడ్డి పాల్గొన్నారు. గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ గంగమ్మ తల్లి ఆశీస్సులతో చిత్రియాల్ గ్రామ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు మాజీ ఎమ్మెల్యే గారిని ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో ఏడుపాయల మాజీ చేర్మెన్ బాలగౌడ్. మాజీ మార్కెట్ చేర్మెన్ వెంకట్రాంరెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు విష్ణువర్ధనరెడ్డి.తాజా మాజీ సర్పంచ్ లు జగన్ గురుమూర్తిగౌడ్, రాజయ్య లింగారెడ్డి,బద్రి మల్లేశం తాజా మాజీ ఎంపీటీసీ కుబేరుడు, ప్యాస్ చేర్మెన్ గుణిశెట్టి మల్లేశం నాయకులు వెంకటేశం, దుర్గయ్య,కిష్టా గౌడ్, సాయిరెడ్డి ఏడుకొండలు, మల్లేష్,నర్సింలు నాయకులు కార్యాకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## పుట్టినరోజు సందర్భంగా ఆదరణ సేవ ఫౌండేషన్ లో అన్నదానం

ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు





మధిర పట్టణం సుశీల డిగ్రీ కాలేజ్ రోడ్ లో ఆదరణ సేవ ఫౌండేషన్ లో వై దసరాధ శ్రీమతి భువనేశ్వరి ( తెలంగాణ గ్రామీణ బ్యాంక్ అకౌంటెంట్ ) ముద్దుల కుమార్తె చిరంజీవి హియ ఆరాధ్య పుట్టినరోజు సందర్భంగా ఈరోజు వృద్ధుల కి మతిస్థిమితం లేని వారికి కేక్ కటింగ్ పండ్లు స్వీట్లు మహోన్నతమైన అన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆదరణ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు నిస్సి దసరాధ భువనేశ్వరి కి ప్రత్యేక ధన్యవాదాలు హియ ఆరాధ్య కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# వర్గీకరణ పై ఉన్న శ్రద్ధ మహిళా రక్షణ పై ఉండదా.?తోటమల్ల రమణమూర్తి

**ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం రోజురోజుకు దేశంలో మహిళలపై జరుగుతున్న ఆకృత్యాలపై శ్రద్ధ చూపని కేంద్ర ప్రభుత్వం దళితుల వర్గీకరణపై ప్రత్యేక దృష్టి సారించడం అభ్యంతరకరమని భద్రాద్రి కొత్తగూడెం జాతీయ మాల మహానాడు అధ్యక్షులు జిల్లా అధ్యక్షులు తోటమల్ల రమణమూర్తి అన్నారు.మంగళవారం భద్రాచలం పట్టణంలోని గిరిజన అభ్యుదయ భవనంలో భద్రాచలం మండల జాతీయ మాల మహానాడు మహిళా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు తోటమల్ల రమణమూర్తికి సన్మాన కార్యక్రమం నిర్వహించారు.ముందుగా జిల్లా అధ్యక్షులు రమణమూర్తి,జిల్లా వర్కింగ్ కమిటీ అధ్యక్షులు ఏడెల్లి గణపతి,జిల్లా ఉపాధ్యక్షులు పల్లంటి రమేష్, పలువురు నాయకులతో కలిసి భద్రాచలం పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం గిరిజన అభ్యుదయ భవనంలో జిల్లా మహిళా నాయకురాలు మద్దెటి జయమ్మ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ చైర్మన్ చింతిర్యాల రవికుమార్ మాట్లాడుతూ దళితులంతా ఐక్యతగా ఉండి రిజర్వేషన్ శాతాన్ని పెంచేలా ప్రభుత్వాలపై పోరాటాలు చేయాలని కోరారు.జిల్లా నూతన అధ్యక్షులుగా బాధ్యతలు చేపట్టిన రమణమూర్తి జిల్లాలో అన్ని మండలాల్లో పర్యటిస్తూ దళితుల సమస్యలను వెలికితీస్తూ మాలల అభివృద్ధి కోసం కృషి చేయాలని కోరారు.అనంతరం జిల్లా అధ్యక్షులు తోటమల్ల రమణమూర్తి మాట్లాడుతూ దేశంలో మహిళలపై అఘాయిత్యాలు, ఆకృత్యాలు జరుగుతున్నా కేంద్ర ప్రభుత్వం తమకేమీ పట్టనట్లు చోద్యం చూస్తుండటం పట్ల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళలకు రక్షణ కల్పించాల్సిన కేంద్ర ప్రభుత్వం మహిళ చట్టాలను అమలు చేయడంలో జాప్యం చేస్తూ, దళితుల వర్గీకరణ పై ప్రత్యేక శ్రద్ధ చూపడం పట్ల తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఇకనైనా కేంద్ర ప్రభుత్వం వర్గీకరణ పై దృష్టి సారించడం మాని, మహిళలకు రక్షణ కల్పించడంలో ప్రత్యేక చొరవ తీసుకోవాలని డిమాండ్ చేశారు. దళితులంతా ఐక్యతగా ఉండి రిజర్వేషన్ శాతాన్ని పెంచుకునేలా కృషి చేయటానికి పోరాటాలకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జాతీయ మాల మహానాడు జిల్లా వర్కింగ్ కమిటీ అధ్యక్షులు ఏడేళ్ల గణపతి, జిల్లా ఉపాధ్యక్షులు పల్లంటి రమేష్,జిల్లానాయకురాలు శెట్టి జయమ్మ, భద్రాచలం నియోజకవర్గ అధ్యక్షులు కారంపూడి సాల్మన్, పలువురు మహిళా నాయకురాళ్లు, నాయకులు, వివిధ గ్రామాలకు చెందిన మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మహిళల మెడలో నుంచి బంగారం గొలుసు చోరీ పట్టుబడిన ముఠా అరెస్టు

జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి
ప్రజాగొంతుక (పాపన్నపేట మార్చ్ 3)




పాపన్నపేట: నేరాల నియంత్రణలో అందరూ భాగస్వామ్యం కావాలని జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి సూచించారు నేరం జరిగిన చోట ఉన్నవారు నేరం చేసిన వారిని తక్షణమే పట్టుకొని పోలీసులకు సమాచారం ఇస్తే నేరాల నియంత్రణను తొందరగా చేయవచ్చని ఆయన అన్నారు. జిల్లాలో వివిధ నేరాలలో పాల్గొన్న ఏడుగురు అరెస్టు చేశారు. మంగళవారం పాపన్నపేట పోలీస్ స్టేషన్లో ఆయన మెదక్ డీఎస్పీ ప్రసన్న కుమార్ లతో కలిసి నిందితులను విలేకరుల ముందు ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వడ్డే నాగయ్య రంగంపేట, మక్కని నవీన్ శివ్వంపేట, ఉప్పు సాయి కుమార్ శివ్వంపేట, మక్కని నరేష్ శివ్వంపేట, మక్కని పవన్ శివ్వంపేట, వడ్డే శ్రీకాంత్ శివ్వంపేట, వడ్డే నర్సింలు చిన్నఘనపూర్ లు ఒక ముఠాగా ఏర్పడి దొంగతనాలు చేస్తున్నారని తెలిపారు.

# చర్ల ఇసుక రీచ్ లను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



మణుగూరు నుండి చర్లకు పడవ ప్రయాణాన్ని పరిశీలించిన కలెక్టర్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం మణుగూరు నుండి గోదావరి నదిపై పడవ ప్రయాణం ద్వారా చర్లకు ప్రయాణించిన జిల్లా కలెక్టర్ జితేష్.వి పాటిల్.మంగళవారం మణుగూరు పర్యటన అనంతరం కలెక్టర్ గోదావరి నది పరివాహక ప్రాంతాన్ని పరిశీలించి, మణుగూరు మల్లేపల్లి నుండి పడవ ద్వారా చర్ల మండలం పెద్దిపల్లి కు ప్రయాణించారు.అనంతరం చర్లలో వీరాపురం, మొగళ్ళపల్లి చింతకుంట ఇసుకరీచులను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ రీచ్ లలో రెవెన్యూ, మైనింగ్ మరియు టిఎస్ఎండి లు ఇసుక రవాణా ద్వారా వచ్చే రెవెన్యూ వివరాలను అడిగి తెలుసుకున్నారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసే ఇసుక అక్రమ రవాణాను అరికట్టి, రెవెన్యూ ను పెంచాలని కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఇసుక రీచుల్లో నిల్వ ఉన్న ఇసుక స్టాక్ నిల్వలను పరిశీలించారు. ఇసుక రీచుల్లో స్టాక్ రిజిస్టర్ ను తనిఖీ చేశారు. సొసైటీలు ఇసుక రవాణా ద్వారా రెవెన్యూ చేకూర్చాలని సూచించారు.అనుమతులు లేకుండా ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట చర్ల తాసిల్దార్ శ్రీనివాస్ , మైనింగ్ శాఖ అధికారి దినేష్ , సొసైటీ సభ్యులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ధార్మిక పరిషత్ ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి

రాష్ట్ర అర్చక ఉద్యోగ జేఏసీ చైర్మన్ గంగు ఉపేందర్ శర్మ
ప్రజా గొంతుక న్యూస్,(మార్చి4) సూర్యాపేట:





దేవాలయాల అభివృద్ధికి అర్చకుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం వెంటనే ధార్మిక పరిషత్ ఏర్పాటు చేయాలని తెలంగాణ అర్చక ఉద్యోగ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు గంగు ఉపేందర్ శర్మ డిమాండ్ చేశారు. మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీ అన్నపూర్ణ సహిత విశ్వనాథ స్వామి దేవాలయంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా అర్చక జెఏసి అధ్యక్షులు వలివేటి వీరభద్ర శర్మ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ధార్మిక పరిషత్ ను ఏర్పాటు ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం సమకంగా ఉందని కానీ అధికారులు తమ పెత్తనం పోతుందని సరైన నివేదికలు పంపడం లేదన్నారు. గత ప్రభుత్వంలో ముఖ్యమంత్రి కేసీఆర్ అర్చక వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేసి 70 కోట్ల నిధులు కేటాయించారని గుర్తు చేశారు. అలాగే పదేళ్లలో సేకరించిన 210 కోట్ల రూపాయల వడ్డీ 14 కోట్లు వస్తున్న అందులో ఏడు కోట్లు కూడా అర్చకుల సంక్షేమానికి ఖర్చు చేయడం లేదన్నారు. అర్చకుల పిల్లల వివాహాలకు, గృహ నిర్మాణాలకు అర్చక వెల్ఫేర్ బోర్డు నుంచి ఖర్చు చేయాల్సి ఉండగా అలా చేయడం లేదన్నారు. అర్చకులకు 5 లక్షల వరకు ఇన్సూరెన్స్ ప్రతి అర్చకుడికి కేటాయించాలని అన్నారు. అర్చకుల సమస్యలపై ముఖ్యమంత్రి మంత్రులు సమీక్ష చేసిన అధికారులు అర్చకులపై సవతి ప్రేమ చూపుతున్నారని అన్నారు. 577 జీవో కింద 5666 మంది అర్చకులకు గ్రాంట్ ద్వారా వేతనాలు అమలు చేయాలన్నారు. అలాగే కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ప్రకటించినట్లుగా గ్రామీణ ధూప దీప నైవేద్య అర్చకులకు 12 వేల రూపాయల వేతనం అమలు చేయడం లేదన్నారు. గ్రామీణ అర్చకులకు స్కీం అనే పదాన్ని వెంటనే తొలగించాలని అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానం నుంచి తెలంగాణకు 1600 కోట్లు రావాల్సి ఉందని అది ఆంధ్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో మాట్లాడి నిధులు వచ్చేలా చూస్తే అర్చకుల సమస్యల పరిష్కారానికి దోహదపడుతుందన్నారు. ప్రభుత్వం వెంటనే అర్చకుల సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఆయన వెంట ఆస్థాన సిద్ధాంతి అవసరాల ప్రసాద్ శర్మ, సాగర్ శర్మ, సతీష్ తదితరులు ఉన్నారు.

# ఎస్పీ చేతుల మీదుగా రివార్డ్ అందుకున్న పోలీసులు

**ప్రజాగొంతుక (పాపన్నపేట మార్చి 3)**

1,సీఐ రాజశేఖర్ రెడ్డి, జిఎస్ఈ 2, సిసిఎస్ ఇన్స్పెక్టర్ రాజారెడ్డి జి.ఎస్. ఈ 3, ఎస్సై పాపన్నపేట్ శ్రీనివాస్ గౌడ్ జిఎస్ఇ 4, ఏఎస్ఐ యూ.గాలయ్య, 5,ఏఎస్ఐ జి,సంగన్న 6, పి సి –836 పాపన్నపేట్. దుర్గాప్రసాద్,7 పి సి 2597 పి యాదగిరి 9, పిసి 774. వసంత్ రావు,10, పి సి 2625. ఏ విజయ్ కుమార్ 11, పి సి 381 కె నర్సింలు,12, సిసిఎస్ మెదక్ దస్తయ్య, 13, సిసిఎస్ మెదక్ ప్రశాంత్,14, ఐ టి కోర్ మెదక్. చిట్టిబాబు,15, ఐటి కోర్ మెదక్ విజయ్,16, ఐ టీ కోర్ మెదక్ వెంకట్ గౌడ్,17, జి మహేందర్,18 జి మధు గౌడ్ హెచ్ జి 805,19, ఎం అనిల్. ఏఆర్ పి సి 2216



# విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి ఎస్సై సుధీర్ రావు

ప్రజా గొంతుక న్యూస్ రాయికల్






విద్యార్థులు మాదక ద్రవ్యాలకు, మొబైల్ ఫోన్లకు దూరంగా ఉంటేనే చదువులో రాణించవచ్చు అని రాయికల్ ఎస్సై సుదీర్ రావు అన్నారు. పట్టణంలోని విస్డం హై స్కూల్ నూతన భవనంలో ఎస్పీ ఆదేశాల మేరకు పోలీసు కళాబృందం జగిత్యాల వారిచే ఏర్పాటుచేసిన సైబర్ నేరాలు, గంజాయి నిర్మూలన, ట్రాఫిక్ నియమాలు,సామాజిక రుగ్మతలు, మూఢనమ్మకాలు, ఆధునిక చట్టాలపై అవగాహన అనే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే క్రమశిక్షణ గా ఉంటూ తల్లిదండ్రులు గురువులకు గౌరవం ఇస్తేనే భవిష్యత్తులో ఉన్నత స్థానం పొందవచ్చు అని అన్నారు. అనంతరం హై స్కూల్ విద్యార్థులకు పవర్ ఆఫ్ సెల్ఫ్ కంట్రోల్ అనే అంశం మీద సీనియర్ సైకాలజిస్ట్ శ్రీహరి తిరునగరి విద్యార్థులకు అవగాహన కలిగించారు. సామాజిక మాధ్యమాలు టీవీ వీడియో గేమ్స్ ల కంట్రోల్ ఉండాలన్నారు. తల్లిదండ్రులు ఇంట్లో బయట మీ పిల్లలను వారి ప్రవర్తనను నిత్యం గమనిస్తూ ఉండాలన్నారు. డిజిటల్ కోచ్ లు విశ్వక్సేన్, అమీర్, ఉదయ్ లు తల్లిదండ్రులకు డిజిటల్ ఎడ్యుకేషన్ పై అవగాహన కలిగించారు. సాఫ్ట్ స్కిల్స్ లో అత్యంత ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ధృవపత్రాలు ప్రధానం చేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఎద్దండి ముత్యంపు రాజు రెడ్డి, డైరెక్టర్ నివేదిత రెడ్డి, ఇంపాక్ట్ ట్రేట్నర్ పావని, హెడ్ కానిస్టేబుల్ లింగమూర్తి, అశోక్ పోలీస్ కళాబృందం ఇంచార్జ్ కమల్ సింగర్ రమేష్ పోషకులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ఓదెల మండల కేంద్రంలో బీజెపి సంబరాలు...

ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి:



ఉమ్మడి కరీంనగర్ నిజామాబాద్ ఆదిలాబాద్ మెదక్ జిల్లాలో జరిగినటువంటి టీచర్స్ ఎమ్మెల్సీ ఎలక్షన్ లో భాగంగా బీజేపీ బలపరిచినటువంటి అభ్యర్థి మల్క కొమురయ్య మొదటి ప్రాధాన్యత ఓట్లతో భారీ మెజారిటీ తో గెలిచినా సందర్భంగా ఓదెల మండలకేంద్రంలో బీజేపీ కార్యకర్తల ఆధ్వర్యంలో టపాసులు కాల్చి స్వీట్స్ పంపిణి చేయడం జరిగింది ఈకార్యక్రమంలో బీజేపీ నాయకులు మాట్లాడుతూ,, ఈ విజయం తెలంగాణ లో బీజేపీ కార్యకర్తలకు ఒక నూతన ఊచ్చుహన్ని ఇచ్చిందని తెలంగాణ సమాజాన్ని ఆరు గ్యారెంటీల పేరుతో మోసం చేసి అధికారం లోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వనికి చెంప పెట్టుల ఉపాధ్యాయుల తీర్పు ఉందన్నారు రానున్నారోజుల్లో కూడా ఎన్నిక ఏదైనా గెలువు మాత్రం బీజేపీ దే అని వారు చెప్పారు, ఈ గెలుపు ఇచ్చిన ఉత్సహం తో మరింత బలంగా రానున్న స్థానిక సంస్థల ఎలక్షన్స్ లో గల్లీ గల్లీ లో బీజేపీ జెండా ఎగారావేస్తాము అని బీజేపీ కార్యకర్తలు పేర్కొనడం జరిగింది ఈకార్యక్రమంలో బీజేపీ ఓదెల మండల అధ్యక్షులు కరెంగుల శ్రీనివాస్, పులి కొమురయ్య, మెరుగు సారంగా, తీర్థలా కుమార్, ఎంబడి కుమార్, తాజ్, సదయ్య, పుల్లూరు పృథ్విరాజ్, అనిల్ రావు,శనిగరప్ రమేష్, చర్లపల్లి రాజు, రాంనేని రాజేంద్రప్రసాద్, అశోక్ సాయి, కరెంగుల నవీన్, రాంనేని శివ గిట్ల రమణ రెడ్డి, కర్రే ప్రభాకర్, రాంనేని సతీష్, పరిస శ్రీనివాస్, యటం అనిల్, దేవరకొండ శ్రీనివాస్ రెడ్డి,పాక్ శ్యామ్, కొంగరి అనిల్, కొక్కుల శ్రీకాంత్, తోట్ల సతీష్, సిసేటి శ్రీనివాసులు, కొల్లూరి మధునయ్య, భూషణ వేణు, సత్యనారాయణ,గిట్ల దినేష్ రెడ్డి, పుల్ల సదయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి.. ఇంటర్మీడియట్ నోడల్ అధికారికల్పన

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :



పెద్దపల్లి జిల్లాలో బుధవారం అనగా మార్చి 5వ తేదీ నుండి జరగబోయే ఇంటర్మీడియట్ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి కల్పన మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలో మొత్తం 23 సెంటర్లలో పరీక్షలు ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకు, నిర్వహించ నున్నట్లు, పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా మొదటి సంవత్సరం విద్యార్థులు సుమారు 4894, ద్వితీయ సంవత్సర విద్యార్థులు 5636 మంది,లో మొత్తం 10,530 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతారన్నారు.ప్రతి పరీక్షా కేంద్రానికి నియమించిన చీఫ్ సూపరింటెండెంట్, డిపార్ట్ మెంటల్ ఆఫీసర్ లకు శిక్షణ ఇవ్వడం జరిగిందని, ప్రతి పరీక్ష కేంద్రంలో సీసీ కెమెరా, త్రాగునీరు, విద్యుత్ సౌకర్యం, టాయిలెట్స్ సౌకర్యం ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.పరీక్షల నిర్వహణకు ఒక జిల్లా పరీక్షల కమిటీ, 4 సెట్టింగ్స్ స్క్వాడ్స్, ఒక ప్లేయింగ్ స్క్వాడ్ ఏర్పాటు చేసి, ప్రతి పరీక్ష కేంద్రంలో విద్యార్థులు ప్రశాంతంగా పరీక్షలు రాసుకునే విధంగా అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి కల్పన ఆ ప్రకటనలో తెలిపారు.



# ఘనంగా అన్న ప్రాసన్న వేడుక

ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు

గత రెండున్నర దశాబ్దాలుగా మోడరన్ విద్యాసంస్థల ద్వారా ఎంతోమంది పేద మధ్య తరగతి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించిన మోడ్రన్ కళాశాల అధినేత అమరనేని అప్పారావు సంగీత దంపతుల కుమారుడు హర్షిత్ అరవింద సాయి అన్నప్రాసన వేడుకకు వైరా మండలం గొల్లెంపహాడ్ గ్రామంలో హాజరైన కళాశాల సిబ్బంది నామ రాంబాబు అద్దంకి రవికుమార్ వెల్లంకి నరేష్ బంక విజయ్ శేఖర్ దినేష్ ఎం గోపాల్ మంద రాజు ఎం వెంకన్న బి క్రిస్టోఫర్ తదితరులు పాల్గొన్నారు.

# డీ ఎం అండ్ హెచ్ ఎం డాక్టర్.మురళి కి ధర్నా వినతి పత్రం ఇచ్చిన డాటా ఎంట్రీ ఆపరేటర్స్

ప్రజా గొంతుక/వరంగల్ జిల్లా/ ప్రతినిధి(నవీన్):



మార్చ్ 6వ తేదీన హైదరాబాద్ వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం ముందట మహాధర్నాకు వెళుతున్న సందర్భంలో ఈరోజు మహబూబాబాద్ జిల్లా డీ ఎం అండ్ హెచ్ ఎం డాక్టర్.మురళి ఏఐటీయూసీ ఆధ్వర్యంలో సంఘం లెటర్ ప్యాడ్ ధర్నా కు సంబంధించి లెటర్ ఇవ్వడం జరిగినది.ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లా డాటా ఎంట్రీ ఆపరేటర్స్ వినోద్,శ్రీనివాస్,లక్ష్మణ్,ఉమకర్ తదితరులు పాల్గొన్నారు.





# మార్చి 6 లోపు ఉచిత కుట్టు మిషన్ల దరఖాస్తు సమర్పించాలి...

జిల్లా ఇంఛార్జి మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి జే.రంగా రెడ్డి

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :

మార్చి 6 లోపు ఉచిత కుట్టు మిషన్ల కోసం దరఖాస్తు చేసుకున్న మైనార్టీ మహిళలు దరఖాస్తు హార్డ్ కాపీలను సమర్పించాలని జిల్లా ఇంఛార్జి మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి జే.రంగా రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.తెలంగాణ మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ వారు ఇందిరమ్మ మహిళా శక్తి పథకం ద్వారా ఉచిత కుట్టు మిషన్లు అందిస్తున్నారని, డిసెంబర్ 16 నుంచి 31 వరకు ఉచిత కుట్టు మిషన్ కొరకు ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకొని జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి కార్యాలయం పెద్దపల్లిలో హార్డ్ కాపీలు ఇవ్వని అభ్యర్థులు మాత్రమే తమ దరఖాస్తు ఫారంతో పాటు సంబంధిత పత్రాలను మార్చి 6 లోపల సమీకృత జిల్లా కలెక్టరేట్ మొదటి అంతస్తు రూమ్ నెంబర్ 232 లో ఉన్న జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి కార్యాలయంలో సమర్పించాలని తెలిపారు.ఉచిత కుట్టు మిషన్ల కోసం దరఖాస్తు తో పాటు తెల్ల రేషన్ కార్డ్ లేదా ఆహార భద్రత కార్డ్ లేదా గ్రామీణ ప్రాంతంలో 1,50,000, పట్టణ ప్రాంతాలు రెండు లక్షలకు పెంచకుండా వార్షికాదాయ ధ్రువీకరణ పత్రం, వయసు రుజువుగా ఆధార్ కార్డు/ఓటర్ ఐడీ కార్డు,తెలంగాణ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ లేదా ఏదైనా ప్రభుత్వ గుర్తింపు పొందిన ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ ద్వారా కచ్చితంగా టైలరింగ్ కోర్స్ నేర్చుకుని టైలరింగ్ సర్టిఫికెట్ , 5వ తరగతి ఉత్తీర్ణత సర్టిఫికెట్ జతచేస్తూ దరఖాస్తుల సమర్పించాలని అన్నారు.ఒక కుటుంబానికి ఒక కుట్టు మిషన్ మాత్రమే ఇవ్వబడుతుందని, మహిళలు తమ దరఖాస్తు హార్డ్ కాపీలను మార్చి 6 లోగా సమర్పించాలని నిరుద్యోగ నిరుపేద మహిళలు విడాకులు తీసుకున్న మహిళలు వితంతువులు అనాధ మరియు ఒంటరి మహిళలకు ప్రాధాన్య ఇవ్వ పడుతుందని జిల్లా ఇంఛార్జి మైనార్టీ సంక్షేమ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# పుట్టినరోజు సందర్భంగా ఆదరణ సేవ ఫౌండేషన్ లో అన్నదానం

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు






మధిర పట్టణం సుశీల డిగ్రీ కాలేజ్ రోడ్ లో ఆదరణ సేవ ఫౌండేషన్ లో వై దసరాధ శ్రీమతి భువనేశ్వరి ( తెలంగాణ గ్రామీణ బ్యాంక్ అకౌంటెంట్ ) ముద్దుల కుమార్తె చిరంజీవి హియ ఆరాధ్య పుట్టినరోజు సందర్భంగా ఈరోజు వృద్ధుల కి మతిస్థిమితం లేని వారికి కేక్ కటింగ్ పండ్లు స్వీట్లు మహోన్నతమైన అన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఆదరణ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు నిస్సి దసరాధ భువనేశ్వరి కి ప్రత్యేక ధన్యవాదాలు హియ ఆరాధ్య కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ మరియు సిబ్బంది పాల్గొన్నరు.

# రామకోటి రామరాజు ఘన సన్మానం



ప్రజా గొంతుక గజ్వేల్

సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణానికి చెందిన శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు రామకోటి రామరాజు మంగళవారం నాడు కొండపోచమ్మ దేవాలయం వద్ద హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ,ఎంపి రఘునందన్ రావు లు శాలువా కప్పి జ్ఞాపికను అందజేసి రామకోటి రామరాజును ఘనంగా సన్మానించారు.గత 25 సంవత్సరాలనుండి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, అమెరికా లాంటి ప్రాంతాలను లక్షలాది భక్తులచే 500కోట్ల లిఖిత సంఖ్యను దిగ్విజయంగా పూర్తి చేయించి 1000కోట్లకు శ్రీకారం చుట్టన సందర్భంగా సన్మానించారు. ప్రతి వ్యక్తిని భక్తి మార్గం చూపుతూ ఎన్నో కష్టాలు అనుభవించి రామనామమే ప్రాణమని నమ్మిన రామకోటి రామరాజుకు రామభక్తి అమోఘమని ప్రత్యేకంగా అభినందనలు తెల్పిన గవర్నర్ బండారు దత్తాత్రేయ, ఎంపీ రఘునందన్ రావు.ఈ కార్యక్రమం లో తెలంగాణ జర్నలిస్ట్ రాష్ట్ర అధ్యక్షులు కప్పర ప్రసాద్, కురుమ రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు బింగి స్వామి పాల్గొన్నారు.

# ముస్తాక్ హుస్సేన్ సేవలు మరువలేని అని డాక్టర్ అవినాష్ కొనియాడారు

ప్రజా గొంతుక/వరంగల్ జిల్లా/ప్రతినిధి(నవీన్):

బెజ్జూర్ మండల కేంద్రానికి చెందిన ముస్తక్ హుస్సేన్ బెజ్జూర్ సామాజిక ఆసుపత్రిలో కాంటిజెంట్ వర్కర్గా గత 35 సంవత్సరాల నుండి సేవలు అందిస్తున్నారని ఆసుపత్రి వైద్యులు డాక్టర్ అవినాష్ తెలిపినారు.అందుకుగాను ఆయనను సిబ్బందితో కలిసి శాలువతో ఘనంగా సన్మానించి సత్కరించి అభినందనలు తెలిపారు.అనంతరం ఆయన మాట్లాడుతూ....ఆసుపత్రికి సంబంధించి అన్ని తానై అనేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు.ఆసుపత్రిలో పారిశుద్ధ్యం ఆస్పత్రి పర్యవేక్షణ అటెండర్,స్వీపర్,వాచ్మెన్ ఎవ్వరూ లేని సమయంలో అన్ని తానై ఆసుపత్రినీ,సిబ్బందికి గ్రామ ప్రజలకు గత 35 సంవత్సరాల నుండి అవిశ్రాంతంగా సేవలందిస్తున్నారని తెలిపారు.ఆయన చేస్తున్న సేవలు,జీవితం ఇతర ఉద్యోగులకు ఆదర్శమని కొనియాడినారు.ఆసుపత్రిలో ఉన్నత ఉద్యోగంలో ఎదగాలని,ఆయన ఆరోగ్యం బాగుండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.అనంతరం సిబ్బందితో కలిసి 35 సంవత్సరాలు సర్వీస్ పూర్తి చేసుకున్నందుకు కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఫార్మసిస్ట్ ఆయేషా,పీ.హెచ్.ఎన్.కమల,ల్యాబ్ టెక్నీషియన్ రాజు,స్టాఫ్ నర్స్ మండల,ఏఎన్ఎంలు,ఆశా కార్యకర్తలు తదితరలు పాల్గొన్నారు.



# సుల్తానాబాద్ లో బిజెపి నాయకుల సంబరాలు...

ప్రజా గొంతుక సుల్తానాబాద్ ప్రతినిధి :







టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ గెలుపు సుల్తానాబాద్ మున్సిపాలిటీలో బిజెపి శ్రేణుల సంబరాలుఉమ్మడి మెదక్ నిజామాబాద్ - అదిలాబాద్ - కరీంనగర్ ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికలలో నరేంద్ర మోడీ న్యాయకత్వాన్ని బలపరుస్తూ... బిజెపి అభ్యర్థి శ్రీ మల్క కొమరయ్య ఘన విజయం సాధించిన సందర్భంగా సుల్తానాబాద్ పట్టణ మరియు మండల శాఖ ఆధ్వర్యంలో సుల్తానాబాద్ మున్సిపాలిటీలోని తెలంగాణ చౌరస్తాలో పటాకులు కాల్చి, సీట్లు పంపిణీ చేసి బిజెపి శ్రేణులు సంబరాలు చేసుకోవడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పెద్దపల్లి జిల్లా బిజెపి అధ్యక్షులు కర్రే సంజీవరెడ్డి రావడం జరిగింది. ఈ సందర్భముగా కర్రే సంజీవ రెడ్డి మాట్లాడుతూ... ఉమ్మడి కరీంనగర్, అదిలాబాద్, నిజామాబాద్, మెదక్, జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా గెలుపొందిన మల్క కొమురయ్య కి అభినందనలు తెలియజేస్తూ...ఈవిజయంతో ఉపాధ్యాయ లోకంలో బిజెపి పై ఉన్న అపారమైన విశ్వాసం, నమ్మకం మరింత బలపడింది. ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేసిన ఏకైక పార్టీ బిజెపి మాత్రమే కాగా, మిగతా పార్టీలు పోటీ చేయడానికి కూడా ధైర్యం చేయలేక పోయాయి. 317జీవో కోసం అచంచలమైన సంకల్పంతో లాఠీలను ధైర్యంగా ఎదుర్కొని పోరాడిన ప్రతి బిజెపి తెలంగాణ కార్యకర్తకు ఈ విజయం అంకితం అన్నారు. బిజెపికి సదా అండగా నిలిచిన తెలంగాణ ఉపాధ్యాయ కుటుంబానికి  మరియు నిత్యం శ్రమించిన బిజెపి పార్టీ కార్యకర్తలకు ఈ విజయం అంకితం. ఈ విజయంతో పెద్దపల్లి అసెంబ్లీ మరియు జిల్లాలో, మండలంలో, గ్రామాల్లో కాషాయ హావ మొదలైందని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో బిజెపి పార్టీ తరుపున పోటీ చేసి అధిక స్థానాలను గెలుచుకోవడం జరుగుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో సుల్తానాబాద్ మున్సిపాలిటీ బిజెపి అధ్యక్షులు కూకట్ల నాగరాజు, మండల అధ్యక్షులు కందుల శ్రీనివాస్, సీనియర్ జిల్లా నాయకులు కడారీ అశోక్ రావు, సొదరి మహేందర్ యాదవ్, కొమ్ము తిరుపతి యాదవ్, నాగుల మల్యాల తిరుపతి, వేగోలపు శ్రీనివాస్ గౌడ్, కామని రాజేంద్రప్రసాద్, లంక శెంకర్, కొల్లూరి కుమార్, ఇగురం రామస్వామి, ఎనగందుల సతీష్, గజభింకర్ పవన్, పల్లె తిరుపతి, శేకర్ మాస్టర్, భాగ్యలక్ష్మి, కొల్లూరి సంతోష్, కందునూరి కుమార్, బుర్ర సతీష్, వల్స సాయి కిరణ్, ఏళ్ళంకి రాజు, గుడ్ల వెంకటేష్, బూసరపు సంపత్, మహేష్ పటేల్, తోర్రికొండ సుధాకర్, వేముల శ్రీనివాస్, కొత్తిరెడ్డి అరవింద్ రెడ్డి, కోయ్యాడ శ్రీకాంత్, సాయి కుమార్, మనోహర్, ప్రశాంత్, ఈశ్వర్, రాజిరెడ్డి, శ్రీనివాస్ పటెల్ తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పోటీ ప్రపంచంలో మహిళలుఎదగాలి

సువెన్ పార్మా కంపెనీ వారి సహకారంతో పది లక్షల  నిధులతో ప్రహరీ గోడ
హాస్టల్ ప్రహరీ గోడ నిర్మాణానికి శంకుస్థాపనచదువుతో పాటు అన్ని రంగాలలో ముందుండాలి..
బాలికల హాస్టల్ విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించిన రాంరెడ్డి సర్వోతం రెడ్డి
ప్రజా గొంతుక న్యూస్,(మార్చి4) సూర్యాపేట:





పోటీ ప్రపంచంలో మహిళలు ఎదగాలని ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోతం రెడ్డి, పబ్లిక్ క్లబ్ సెక్రటరీ, టిపిసిసి సభ్యులు కొప్పుల వేణారెడ్డి అన్నారు. మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీ సమీపంలోని షెడ్యూల్ బాలికల సంక్షేమ హాస్టల్ లో సూర్యాపేట కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి ఆదేశాల మేరకు సువెన్ పార్మా కంపెనీ వారి సహకారంతో అభివృద్ధి పనుల క్రింద సియస్ ఆర్ (కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ)నిధుల నుండి పది లక్షల రూపాయల వ్యయంతో నిర్మాణం చెపట్టనున్న హాస్టల్ ప్రహరీగోడ నిర్మాణానికి ముఖ్యఅతిదులుగా రాంరెడ్డి సర్వోతం రెడ్డి, వేణారెడ్డి, సువెన్ ఫార్మా అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ రమేష్ బాబు లు శంకుస్థాపన చేశారు. అనంతరం హాస్టల్ విద్యార్థులతో ముఖముఖి నిర్వహించి వారి సమస్యలను అడిగి తెలుసుకోని విద్య గురించి వివరించి, నాయకత్వం పక్కన పెట్టి కొద్దిసేపు ఉపాధ్యాయునిగా కొనసాగి విద్యార్థులకు చదువు గురించి వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు నేటి పోటీ ప్రపంచంలో ఎదగాలి అంటే మహిళలు చదువుతోపాటు అన్ని రంగాలలో ముందు ఉండాలనీ తెలిపారు. సువెన్ ఫార్మా అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ రమేష్ బాబు మాట్లాడుతూ సువెన్ ఫార్మా సామాజిక బాధ్యత లో భాగంగా ప్రజలకు ఉచితంగా సురక్షిత తాగునీరు, వైద్య ఆరోగ్య శిబిరాలు, ఉచితంగా మందుల పంపిణీ, విద్యార్థులలో ఫార్మా రంగం పట్ల ఆసక్తి పెంపొందించుటకు గాను స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమాలు, విద్యార్థులకు స్కాలర్షిప్లు, పలు పాఠశాలలకు స్టేషనరీ అందిస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి లత,  హెచ్ఆర్ హెడ్ వెంకటరమణ, డిప్యూటీ మేనేజర్ సైదులు, పివి రమణ, ఎంవి రమణ, ఫెసిలిటీస్ మేనేజర్ జీవన్ నాయక్, కృష్ణ కెవిపిఎస్ ప్రధాన కార్యదర్శి కోట గోపి, హాస్టల్ వార్డెన్ జోష్ణ, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కక్కిరేణి శ్రీనివాస్, అంజద్ అలీ, బైరు శైలేందర్, రహీం, ఆయుఖాన్, పోల గాని బాలు, కుంభం రాజేందర్, సాయి నేత తదితరులు పాల్గొన్నారు.

# పూస్తేల తాడు చోరీ కేసు చేధన

వివరాలు వెల్లడించిన మెదక్ జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్
ప్రజాగొంతుక (పాపన్నపేట,మార్చి 04 )






బంగారు మంగళసూత్రలను దొంగిలించిన నిందితులను రిమాండుకు తరలిస్తున్నట్లు మెదక్ జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.మంగళవారం పాపన్నపేట ఠాణా ప్రెస్ మీట్ లో వివరాలు వెల్లడించారు.మెదక్ జిల్లా ఏడుపాయలలో మహిళాల మెడలో నుంచి పూస్తేల తాడు అపహారణ,ఐదు దొంగతనం కేసులలో ఏడుగురు నిందితులను పట్టుకున్నట్లు తెలిపారు.121 గ్రాముల బంగారు మంగళ సూత్రలను,చోరీ కి ఉపయోగించిన %o+15 ు% 6090 ఆటోను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.ఈకార్యక్రమంలో మెదక్ డిఎస్పీ ప్రసన్నకుమార్,రూరల్ సిఐ రాజశేఖర్ రెడ్డి,పాపన్నపేట ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్,సిసి ఎస్ ఇన్స్ పెక్టర్ రాజారెడ్డి,ఐటీ సెల్ సిబ్బంది,తదితరులు ఉన్నారు.

# కార్మికుల సమస్యలు పరిష్కరించాలి..పెండింగ్ వేతనాలు విడుదల చేయాలి...సిపెల్లి రవీందర్

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి:




తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) పెద్దపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని,పంచాయతీ ఉద్యోగ కార్మికుల సమస్యలైన రాష్ట్రంలోని పెండింగ్ వేతనాల అమలు మరియు చెక్కుల ద్వారా ఎస్టీఓలో ఆగిపోయిన వేతనాలు చెల్లించాలని మల్టీపర్పస్ వర్కర్ విధానం రద్దు జీవో నెంబర్ 51 సవరణ కారోబార్ బిల్ కలెక్టర్ల ప్రత్యేక స్టేటస్ 15 లక్షల ఇన్సూరెన్స్ సౌకర్యం ఉద్యోగ భద్రత జీవో నెంబర్ 60ని అమలు చేయాలని డీపీవో కార్యాలయంలో వినతి ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ యూనియన్ సిఐటియు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సీపెల్లి రవీందర్ మాట్లాడుతూ. రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయితీ సిబ్బందికి ప్రభుత్వ ఉద్యోగుల తరహాలో ప్రతినెలా గ్రీన్ ఛానల్ ద్వారా 2025 జనవరి 1 నుండి వేతనాలు చెల్లిస్తామని ప్రకటించిన విధంగా వేతనాలు చెల్లించాలని, ఎస్.టి.ఓ.లలో నిలిచిపోయిన బకాయి వేతనాలు విడుదల చేయాలని,పంచాయతీల బ్యాంక్ ఖాతాలపై ఫ్రీజింగ్ ఎత్తివేయాలని, ఎండల తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో కార్మికుల భద్రతను దృష్టిలో పెట్టుకొని ఒక్కపూట పని కల్పించాలని అన్నారు.లేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు..ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి కాజా జిల్లా ఉపాధ్యక్షులు ఇరుగురాల లచ్చయ్య, జిల్లా కమిటీ సభ్యులు టి శ్రీనివాస్ ,ఆకుల రాజయ్య, అంబాల లక్ష్మణ్, నరేష్,సతీష్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం ప్రైవేట్ స్కూల్, కళాశాల యజమాన్యాల ఫీజుల దోపిడిని అరికట్టాలి. టీఎస్ఎస్ఓ రాష్ట్ర అధ్యక్షులు ఎం. లక్ష్మీనివాస్

హాల్ టికెట్లు ఇవ్వకుండా విద్యార్థులను వేధిస్తున్న కళాశాల యజమాన్యాలపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలి.బి ప్రజా గొంతుక /రంగారెడ్డి జిల్లా బ్యూరో




తెలంగాణ సామాజిక స్టూడెంట్ ఆర్గనైజేషన్ (టీఎస్ఎస్ఓ) రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో తుక్కుగూడలో నిర్వహించిన ప్రెస్ మీట్‌లో, ఇటీవల సిద్ధమవుతున్న పదవ తరగతి,ఇంటర్ పరీక్షల విద్యార్థులను ఇబ్బందికి గురి చేస్తున్న నారాయణ, శ్రీ చైతన్య లాంటి ప్రైవేట్ స్కూల్‌లు మరియు కళాశాల యజమాన్యాలు, ఫీజుల దోపిడీతో పాటు విద్యార్థులకు హాల్ టికెట్లు ఇవ్వకుండా తల్లిదండ్రులు మరియు విద్యార్థులను మానసిక ఒత్తిడికి గురి చేస్తున్నారు. ఈ విషయంపై రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి, ఇంటర్ పరీక్షలకు ఇంకా గడువు ఉన్నందున, అన్ని కళాశాలలకు నోటీసులు పంపి, హాల్ టికెట్లు ఆపకుండా విద్యార్థులకు న్యాయం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.అంతేకాకుండా, శ్రీ చైతన్య, శ్రీ నారాయణ మరియు కార్పొరేట్ కళాశాలలపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని టీఎస్ఎస్ఓ డిమాండ్ చేసింది. ప్రభుత్వం స్పందించని పక్షంలో, విద్యార్థులకు ఎలాంటి అనుమతులు ఇవ్వకున్నా, భవిష్యత్తులో ఎలాంటి పరిణామాలు జరిగినా ప్రభుత్వం విద్యాధికారులే పూర్తి బాధ్యత వహించాలని టీఎస్ఎస్ఓ రాష్ట్ర అధ్యక్షులు ఎం. లక్ష్మీనివాస్ తీవ్రంగా హెచ్చరించారు. విద్యార్థుల హక్కులను కాపాడుతూ, వారికి మేము అండగా ఉంటామని ఆయన స్పష్టం చేశారు. పరీక్షలను ఆత్మవిశ్వాసంతో రాయండి  విజయాన్ని సాధించండి  ఈ కార్యక్రమంలో టీఎస్ఎస్ఓ రాష్ట్ర కమిటీ సభ్యులు రఘు, ముదిరాజ్, సుధాకర్, సంపత్, మహేశ్వరం, శైలజ, సుకన్య, సబిత, రజిత, కవిత, సుజాత, మమత, కల్పన, సమీక్ష ఇతరులు పాల్గొన్నారు.

# టాప్ డిఫాల్టర్‌లపై డిస్ట్రెస్ వారెంట్‌లు జారీ....పన్ను ఎగవేతదారులపై ప్రత్యేక దృష్టి సారించాలి : డీసీ పి.మోహన్ రెడ్డి

**శేరిలింగంపల్లి ప్రతినిది మార్చి 04 (ప్రజాగొంతుక) :**

డిప్యూటీ కమీషనర్ పి. మోహన్ రెడ్డి  ఆధ్వర్యంలో రెవెన్యూ విభాగం (టాక్స్ సెక్షన్) తొ డిప్యూటీ కమీషనర్ ఛాంబర్ లో  సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. డిప్యూటీ కమీషనర్  మాట్లాడుతూ... ఆస్థి పన్ను లక్ష్య సాధనకు, రాబోయే ఆర్థిక సంవత్సరాంతాన్ని దృష్టిలో ఉంచుకుని, పన్ను ఎగవేతదారులపై ప్రత్యేక దృష్టి సారించాలని రెవెన్యూ సిబ్బందికి ఆదేశాలిచ్చారు.టాప్ డిఫాల్టర్‌లపై డిస్ట్రెస్ వారెంట్‌లు జారీ చేయాలని రెవెన్యూ సిబ్బందికి ఆదేశాలిచ్చారు.నోటీసుల తర్వాత కూడా పన్ను చెల్లించకపోతే, డిస్ట్రెస్ నోటీసులు జారీ చేసి, ఆ తర్వాత ఆస్తులను స్వాధీనం చేసుకోవాల్సి వస్తుందని డీసీ తెలిపారు.నివాస భవనాల పేరుతో అనుమతి తీసుకుని కమర్షియల్ పొంది, వాణిజ్య కార్యకలాపాలకు ఉపయోగిస్తున్న భవనాల యజమానులపై ప్రత్యేక దృష్టి సారించాలని,  పన్ను తప్పించుకునేందుకు ఇలాంటి వ్యవహారాలకు పాల్పడుతున్న వారిని నివాస మరియు నివాసేతార పన్ను విధించేల చర్యలు తీసుకుంటామని తెలిపారు.బకాయిలున్న యజమానులు (ఏరియర్స్ ఇంట్రెస్ట్) వన్ టైమ్ సెటిల్మెంట్ 90% మాఫీ ఉండకపోవచ్చని,  కావున బకాయిదారులు తమ యొక్క ఆస్థి పన్ను నిర్ణీత గడువులో చెల్లించి మహా నగర్ అభివృద్ధికి తోడ్పడాల్సిందిగా డీసీ కోరారు.ప్రజలు తమ యొక్క ఆస్థి పన్ను ఆన్లైన్ ద్వారా, మీసేవ కేంద్రాలలో, బిల్ కలెక్టర్ వద్ద చెల్లించుకోవచ్చని తెలిపారు.ఈ సమావేశంలో మహేందర్ రెడ్డి , ఏఎంసి,  కృష్ణ, ఏఎంసి, టాక్స్ ఇన్స్పెక్టర్ లు  బిల్ కలెక్టర్ లు పాల్గొన్నారు.



# శేరిలింగంపల్లి లో పెండింగ్ పనులపై అధికారులతో ఎమ్మెల్యే గాంధీ సమీక్ష సమావేశం

శేరిలింగంపల్లి ప్రతినిది మార్చి 04 (ప్రజాగొంతుక) :



శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని ఆయా డివిజన్ల లో నెలకొన్న పలు సమస్యలు,పెండింగ్ పనులు, చేపట్టవలసిన పలు అభివృద్ధి పనుల పై జిహెచ్ఎంసీ ఇంజనీరింగ్ విభాగం అధికారులతో మంగళవారం ఎమ్మెల్యే గాంధీ సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని శేరిలింగంపల్లి సర్కిల్, చందానగర్ సర్కిల్, కూకట్పల్లి సర్కిల్ పరిధిలోని ఆయా డివిజన్ల లలో నెలకొన్న పలు సమస్యలకు పరిష్కారాలు చేపట్టే పలు అభివృద్ధి పనుల తో ,ప్రజల ఇబ్బందులను తీర్చే విదంగా చర్యలు చేపట్టే విధంగా పలు సూచనలు ఇచ్చారు.అసంపూర్తిగా మిగిలిపోయిన పెండింగ్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలనీ, అభివృద్ధి కార్యక్రమాల పై సమీక్షా నిర్వహించి చేపట్టవలసిన పనులలో జాప్యం నివారణకు చర్యలు చర్చించనైనది మరియు చేపట్టవలసిన అభివృద్ధి కార్యక్రమాలు మరియు అసంపూర్తిగా మిగిలిపోయిన పెండింగ్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలనీ, అదేవిధంగా ప్రజల సౌకర్యార్థం ప్రథమ ప్రధాన్యతగా పనులు చేపట్టాలని, కొత్త ప్రతిపాదనలు సిద్ధం చేయాలని, శంకుస్థాపన చేసిన పనులలో జాప్యం నివారణకు చర్యల పై సమీక్షా సమావేశం జరపడం జరిగినది. రోడ్లు, నాలా నిర్మాణ పనులు, పార్క్ లు ఏవైతే పెండింగ్ లో ఉన్నవో వాటిని త్వరితగతిన పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకు రావాలని అదేవిధంగా టెండర్లు పూర్తయిన పనులను వెంటనే పనులు చెప్పట్టాలని పీఏసీ చైర్మన్ గాంధీ చెప్పారు. యుద్ధప్రాతిపదికన అభివృద్ధి పనులు చేపట్టాలని అధికారులను పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ ఆదేశించారు. పనులలో జాప్యాన్ని సహించే ప్రసక్తే లేదని, పనులు తీసుకొని జాప్యం చేస్తున్న కాంట్రాక్టర్ల పై చర్యలు తీసుకోవాలని ,ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కల్గకుండా చూడాలని ,మౌలిక వసతుల కల్పనలో అలసత్వం ప్రదర్శించకుండా పనులను త్వరితగతిన పూర్తి చేయాలని,కొత్త ప్రతిపాదనలు తీసుకురావాలని ,శేరిలింగంపల్లి నియోజకవర్గ సమగ్ర అభివృద్దే ధ్యేయంగా పనిచేయాలని పీఏసీ చైర్మన్ గాంధీ అధికారులను ఆదేశించారు.ఈ సమీక్షా సమావేశంలో జిహెచ్ఎంసి అధికారులు ఈఈ దుర్గాప్రసాద్, ఈఈ కెవిఎస్ రాజు, ఈఈ గోవర్ధన్ గౌడ్, డీఈ ఆనంద్, డీఈ విశాలాక్షి,డీఈ దుర్గాప్రసాద్, డీఈ రమేష్, డీఈ నిఖిల్,ఏఈ జగదీష్ ,ఏఈ భాస్కర్, ఏఈ ప్రతాప్, ఏఈ ప్రశాంత్, ఏఈ సంతోష్, ఏఈ సంతోష్ రెడ్డి, ఏఈ రాజీవ్, ఏఈ శ్రావణి, ఏఈసాయి ప్రసన్న, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీపాల్ రెడ్డి ఎన్నిక పట్ల హర్షం వ్యక్తం

పిఆర్టియుటి ఎస్ నాగర్ కర్నూల్ జిల్లా కార్యదర్శి కె.తుకారాం నాయక్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి అచ్చంపేట :-

టీచర్స్ ఎమ్మెల్సీలో భారీ మెజారిటీతో గెలిచిన శ్రీపాల్ రెడ్డి ఎన్నిక పట్ల హర్షం వ్యక్తం పిఆర్టియుటి ఎస్ నాగర్ కర్నూల్ జిల్లా కార్యదర్శి కె.తుకారాం నాయక్ చేశారు. రానున్న రోజుల్లో ఉపాధ్యాయులకు కావలసినటువంటి అన్ని పెండింగ్ బిల్స్ లను సత్వరమే న్యాయం చేసే దిశగా వారి నాయకత్వం ఉంటుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.



# ఎల్ ఆర్ ఎస్ 25 శాతం రాయితీనిసద్వినియోగం చేసుకోవాలి..చందానగర్ సర్కిల్ కార్యాలయంలో

## ఎల్ఆర్ఎస్ హెల్ప్ డెస్క్ ఏర్పాటు - డీసీ మోహన్ రెడ్డి

శేరిలింగంపల్లి ప్రతినిది మార్చి 04 (ప్రజాగొంతుక) :



చందానగర్ సర్కిల్ కార్యాలయం డిప్యూటీ కమీషనర్ పి. మోహన్ రెడ్డి అధ్యక్షతన పట్టణ ప్రణాళిక విభాగంతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా డిప్యూటీ కమీషనర్ మాట్లాడుతూ... సర్కిల్ పరిధిలోని ప్రజలకు అనధికార ప్లాట్లు, లేఔట్ల క్రమబద్దీకరణకు ప్రభుత్వం మరోసారి కల్పించిన లే అవుట్ రెగ్యులైజేషన్ (ఎల్ ఆర్ ఎస్) పథకాన్ని ప్రకటించిందని, దీనిపై ఫీజులో 25 శాతం రాయితీ కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేసిందని డీసీ మోహన్ రెడ్డి తెలిపారు. ఎల్ ఆర్ ఎస్ 25 శాతం రాయితీని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సర్కిల్ పరిధిలో 2020లో స్వీకరించిన ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను మార్చి 31 2025 వరకు క్రమబద్దీకరించు కోవాలని, ఫీజు చెల్లించిన వారికి 25 శాతం రాయితీ లభిస్తుందని తెలిపారు. ఫీజు చెల్లించేందుకు సర్కిల్ కార్యాలయంలో ఎల్ఆర్ఎస్ హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. దరఖాస్తుదారుడికి సందేహాలుంటే ఎల్ఆర్ఎస్ హెల్ప్ డెస్క్ ద్వారా తెలుసుకోవచ్చని తెలిపారు. ఉదయం 09 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు సిబ్బంది అందుబాటులో ఉంటారన్నారు. ఈ సమావేశంలో శ్రీ ఈ నాగి రెడ్డి ఏసీపీ గారు, శ్రీ శ్రీనివాస్ రెడ్డి గారు టీ పి ఓ, చైన్మెన్ లు, జూనియర్ అసిస్టెంట్ లు, ఎన్ ఏ సి ఇంజనీర్ లు, సర్కిల్ సిబ్బంది పాల్గొన్నారు.

# పెద్దపల్లిలో బిజెపి శ్రేణుల సంబరాలు...


ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి:



ఉమ్మడి మెదక్ - నిజామాబాద్ - అదిలాబాద్ - కరీంనగర్ ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ నియోజకవర్గంలో బిజెపి అభ్యర్థి మల్క కొమరయ్య ఘనవిజయం సాధించిన సందర్భంగా పెద్దపల్లి జిల్లా జిల్లా కేంద్రంలో బిజెపి పెద్దపల్లి పట్టణ మరియు మండల శాఖ ఆధ్వర్యంలో జెండా చౌరస్తాలో పటాకులు కాల్చి సీట్లు పంపిణీ చేసి సంబరాలు చేసుకోవడం జరిగినది. బిజెపి జిల్లా అధ్యక్షులు కర్రే సంజీవరెడ్డి మాట్లాడుతూ, ఉమ్మడి కరీంనగర్ అదిలాబాద్ నిజామాబాద్ మెదక్ జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా గెలుపొందిన మల్కా కొమురయ్య కి అభినందనలు. ఈ విజయంతో ఉపాధ్యాయ లోకంలో బిజెపిపై ఉన్న అపారమైన విశ్వాసం, నమ్మకం మరింత బలపడింది. ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేసిన ఏకైక పార్టీ బిజెపి మాత్రమే కాగా, మిగతా పార్టీలు పోటీ చేయడానికి కూడా ధైర్యం చేయలేకపోయాయి. 317 జీవో కోసం అచంచలమైన సంకల్పంతో లాఠీలను ధైర్యంగా ఎదుర్కొని పోరాడిన ప్రతి బిజెపి తెలంగాణ కార్యకర్తకు ఈ విజయం అంకితం అన్నారు.బిజెపికి సదా అండగా నిలిచిన తెలంగాణ ఉపాధ్యాయ కుటుంబానికి మరియు నిత్యం శ్రమించిన పార్టీ కార్యకర్తలకు ఈ విజయం అంకితం. ఈ విజయంతో పెద్దపల్లి అసెంబ్లీ మరియు జిల్లాలో కాషాయ హావ మొదలైందని అన్నారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి పట్టణ అధ్యక్షులు పెంజార్ల రాకేష్, మండల అధ్యక్షులు వేల్పుల రమేష్,శిలరపు పర్వతాలు, పల్లె సదానందం, కావేటి రాజగోపాల్,పోల్సాని సంపత్ రావు, పర్ష సమ్మయ్య, జంగ చక్రధర్, ఉప్పు కిరణ్, టూరు రవి, శిలవేరి ఓదెలు, అక్కపల్లి క్రాంతి,ములుగురి రాజా వీరు, ఈర్ల శంకర్, శివం సతీష్, బెజ్జంకి దిలీప్, గుడ్ల సతీష్, పిట్ట వినయ్,గాదాసి సతీష్,ఎర్రోళ్ల శ్రీకాంత్,వినోద్ సంపత్ రాజేందర్ కుమార్ ప్రశాంత్ శ్రీను శివ శ్రీనివాస్ సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా నక్కలగుట్ట నరసింహ స్వామి కళ్యాణ మహోత్సవం

ప్రజా గొంతుక న్యూస్ రాయికల్




మండలంలోని భూపతిపూర్ గ్రామంలో శ్రీ నక్కలగుట్ట నరసింహస్వామి కళ్యాణ మహోత్సవ కార్యక్రమాన్ని మంగళవారం రోజు ఆలయ కమిటీ నిర్వాహకులు మరియు వేములవాడ రాజరాజేశ్వర పుణ్యక్షేత్ర అర్చకులు గిరిధరచార్యుల పర్యవేక్షణలో వెంకటరమణ, వెంకటకృష్ణ సమక్షంలో స్వామివారి కళ్యాణ మహోత్సవ కార్యక్రమాలు జరిపారు అనంతరం భక్తులు వారి మొక్కులు చెల్లించుకొని తీర్థ ప్రసాదాలు,ఆలయ కమిటీ ఏర్పాటు చేసిన అన్న ప్రసాదాలు స్వీకరించారు. సాయంత్రం వేల సతీ సమేత నరసింహ స్వామీ ఉత్సవమూర్తులను రథంలో భూపతీపూర్ పుర వీదులగుండ తిప్పుతూ భక్తులకు దర్శన భాగ్యం కలిగించారు ఈ రథోత్సవంలో అధిక మొత్తంలో భక్తులు హాజరై స్వామి వారి కృపకి పాత్రులయ్యారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాయికల్ మండల ఏ ఈ ప్రసాద్ భూపతిపూర్ గ్రామ ఇంచార్జ్ ఎంపీఓ సుష్మ పంచాయతీ సెక్రెటరీ హరికృష్ణ ఆర్ ఐ పద్మయా డాక్టర్ వాసాల శ్రీధర్ రాయికల్ మండల బ్లాక్ కాంగ్రెస్ నాయకులు గోపి రాజిరెడ్డి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మ్యాకల రమేష్ మాజీ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కొయ్యడి మహిపాల్ జగదీశ్వర్ మరియు పాత్రికేయులకు వివిధ హోదాలో ఉన్న వారందరికీ ఘనంగా శ్రీ లక్ష్మి నరసింహస్వామి మెమొంటోలతో సత్కరించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ సంకోజీ మహేష్,జక్కుల చంద్ర శేఖర్, మహేశ్వర్ రావు, నిమ్మల శేఖర్,ముత్యం రెడ్డి, మహిళలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు మాజీ ఎంపీటీసీ మహేశ్వర్ రావు గుర్రం మహేందర్ జక్కుల సాగర్ హరీష్ వివిధ నాయకులు పాల్గొన్నారు..

# విద్యార్థులకు ఆల్ ది బెస్ట్

ఆత్మ విశ్వాసంతో,స్వేచ్ఛయుత వాతావరణంలో ఇంటర్మీడియట్ విద్యార్థులు పరీక్షలు రాయాలి

వరంగల్ తూర్పు బిఆర్ఎస్ 41వ డివిజన్ సోషల్ మీడియా ఇంచార్జ్,మైనార్టీ నాయకుడు మహమ్మద్ అలీ

ప్రజా గొంతుక /వరంగల్ జిల్లా/ ప్రతినిధి(నవీన్):




వరంగల్ తూర్పు బిఆర్ఎస్ పార్టీ 41వ డివిజన్ సోషల్ మీడియా ఇంచార్జ్,మైనార్టీ నాయకుడు మహమ్మద్ అలీ పత్రిక ప్రకటన చేస్తూ ఈ విదంగా అన్నారు.నేటి నుంచి ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు ప్రారంభం కానున్న నేపథ్యంలో పరీక్షలు వ్రాసే పరిగి నియోజకవర్గ విద్యార్థిని,విద్యార్థులకు ఆల్ ది బెస్ట్ చెప్పారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇంటర్మీడియట్ పరీక్షలు రాసే విద్యార్థిని విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో రాయాలని అన్నారు.మీరు కష్టపడి చదివిన దాన్ని ఇష్టంతో రాసి మంచి ఉత్తీర్ణత సాధించాలని కోరుకుంటున్నానని తెలిపారు.మీ మంచి భవిష్యత్తుకు ఇది ఒక పునాది లాంటిదని సూచించారు.కాబట్టి పరీక్షలు బాగా రాసి మీ తల్లిదండ్రులకు మంచి పేరు ప్రాఖ్యతలు తెచ్చి వారి కలలను నిజం చేయాలని ఆకాంక్షించారు.అదే విధంగా మంచి ఉత్తీర్ణత సాధించి మీ తల్లి తండ్రులకు,మీ పాఠశాల అధ్యాపకులకు మంచి పేరు తీసుకరావాలన్నారు.

# విద్యార్థులకు ఆల్ ది బెస్ట్

ఆత్మ విశ్వాసంతో,స్వేచ్ఛయుత వాతావరణంలో ఇంటర్మీడియట్ విద్యార్థులు పరీక్షలు రాయాలి.బ్లాక్ బి అధ్యక్షులు కర్రె భరత్ కుమార్.

కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య)



వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలో మండల దళిత సంఘాల అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ బ్లాక్ బి అధ్యక్షులు కర్రె భరత్ కుమార్ పత్రిక ప్రకటన చేస్తూ ఈ విదంగా అన్నారు.నేటి నుంచి ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు ప్రారంభం కానున్న నేపథ్యంలో పరీక్షలు వ్రాసే పరిగి నియోజకవర్గ విద్యార్థిని,విద్యార్థులకు ఆల్ ది బెస్ట్ చెప్పారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇంటర్మీడియట్ పరీక్షలు రాసే విద్యార్థిని విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో రాయాలని అన్నారు.మీరు కష్టపడి చదివిన దాన్ని ఇష్టంతో రాసి మంచి ఉత్తీర్ణత సాధించాలని కోరుకుంటున్నానని తెలిపారు.మీ మంచి భవిష్యత్తుకు ఇది ఒక పునాది లాంటిదని సూచించారు. కాబట్టి పరీక్షలు బాగా రాసి మీ తల్లిదండ్రులకు మంచి పేరు ప్రాఖ్యతలు తెచ్చి వారి కలలను నిజం చేయాలని ఆకాంక్షించారు.అదే విధంగా మంచి ఉత్తీర్ణత సాధించి మీ తల్లి తండ్రులకు,మీ పాఠశాల అధ్యాపకులకు మంచి పేరు తీసుకరావాలన్నారు.



# ప్రశాంతంగా విద్యార్థులు పరీక్షలు రాయాలి

ఆత్మ విశ్వాసంతో,స్వేచ్ఛయుత వాతావరణంలో ఇంటర్మీడియట్ విద్యార్థులు పరీక్షలు రాయాలి.కాంగ్రెస్ పార్టీ ఎస్సి సెల్ మండల అధ్యక్షులు నాగని ఆంజనేయులు.

కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య)

వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సి సెల్ మండల అధ్యక్షులు నాగని ఆంజనేయులు మాట్లాడుతూ బనేటి నుంచి ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు ప్రారంభం కానున్న నేపథ్యంలో పరీక్షలు వ్రాసే పరిగి నియోజకవర్గ విద్యార్థిని,విద్యార్థులకు ఆల్ ది బెస్ట్ చెప్పారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇంటర్మీడియట్ పరీక్షలు రాసే విద్యార్థిని విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో రాయాలని అన్నారు.మీరు కష్టపడి చదివిన దాన్ని ఇష్టంతో రాసి మంచి ఉత్తీర్ణత సాధించాలని కోరుకుంటున్నానని తెలిపారు.మీ మంచి భవిష్యత్తుకు ఇది ఒక పునాది లాంటిదని సూచించారు. కాబట్టి పరీక్షలు బాగా రాసి మీ తల్లిదండ్రులకు మంచి పేరు ప్రాఖ్యతలు తెచ్చి వారి కలలను నిజం చేయాలని ఆకాంక్షించారు.అదే విధంగా మంచి ఉత్తీర్ణత సాధించి మీ తల్లి తండ్రులకు,మీ పాఠశాల అధ్యాపకులకు మంచి పేరు తీసుకరావాలన్నారు.

# సెంట్రల్ లైటింగ్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే గాంధీ,కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి

శేరిలింగంపల్లి ప్రతినిది మార్చి 04 (ప్రజాగొంతుక) :

శేరిలింగంపల్లి నియోజకవర్గంలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నానని పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ అన్నారు.గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని టిఎన్జీఓస్ కాలనీలో రూ. 45 లక్షల రూపాయల అంచనావ్యయంతో నూతనంగా ఏర్పాటు సెంట్రల్ లైటింగ్ ను ఎమ్మెల్యే గాంధీ ముఖ్య అతిథిగా హాజరై కార్పొరేటర్ గంగాధర్ రెడ్డితో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రతి కాలనీలో వీధి దీపాలను ఏర్పాటు చేస్తున్నామని అన్నారు.అదేవిధంగా గచ్చిబౌలి డివిజన్ లో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే గాంధీ తెలిపారు.అనంతరం కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ గచ్చిబౌలి డివిజన్లో రహదారి సౌకర్యాలను మెరుగుపర్చేందుకు తగిన చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.ఈ ప్రాజెక్ట్‌ను వేగంగా,నాణ్యతతో పూర్తిచేసిన అధికారులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రికల్ ఈఈ మల్లికార్జున్, డీఈ కవిత , సూపర్వైజర్ మహేష్ రెడ్డి, రాజు, పవన్ డివిజన్ నాయకులు, టీఎన్జీవోస్ కాలనీ వాసులు,సీనియర్ నాయకులు స్థానిక నేతలు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు .



# ఇంటర్మీడియట్ పరీక్షలు ఆత్మవిశ్వాసంతో రాయాలి

ఇంటర్మీడియట్ విద్యార్థినీ విద్యార్థులకు ఆల్ ద బెస్ట్

ప్రగతిశీల యువజన సంఘం జిల్లా కార్యదర్శి కోర్స రామకృష్ణ

ప్రజా గొంతుక మార్చి 4 అశ్వారావుపేట నియోజకవర్గ ప్రతినిధి




తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రేపటి నుంచి ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రారంభం కానున్న నేపథ్యంలో పరీక్షలు రాసే విద్యార్థిని విద్యార్థులకు ఇంటర్మీడియట్ పరీక్షలు ఆత్మవిశ్వాసంతో రాయాలని కష్టపడి చదివిన దాన్ని శ్రద్ధతో రాసి మంచి ఉత్తీర్ణత సాధించాలని పరీక్ష కేంద్రానికి సమయానుకూలంగా వెళ్ళాలని ప్రగతిశీల యువజన సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి కోర్స రామకృష్ణ కోరారు.మీ భవిష్యత్ కి ఇది పునాది లాంటిది అని,ఇక్కడ మెరుగైన ఫలితాలు సాధిస్తే భవిష్యత్తులో ఉన్నతమైన స్థాయికి చేరుకుంటారని మీ తల్లిదండ్రుల కలలు నిజం చేయాలని ఆకాంక్షించారు.



# విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ...

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలంజనగామ నియోజకవర్గం బచ్చన్నపేట మండలంలోని ఇటికాలపల్లి జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించుకుని విద్యార్థులే ఉపాధ్యాయులయ్యారు.విద్యార్థులు ఉపాధ్యాయులు గా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. విద్య అధికారులు డిఈవో గా నౌషద్, ఎంఈఓ గా అశ్విని, పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా నజుమ గా పాత్రలు పోషించారు.ఉపాధ్యాయులుగా పలురకాల పాత్రలు పోషించి చూపరులకు కనువిందు చేశారు.అనంతరం నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థులు మాట్లాడుతూ... తాము ఈరోజు ఉపాధ్యాయుల గా విధులు నిర్వహించినందుకు సంతోషంగా ఉందన్నారు.ఉపాధ్యాయుల సమస్యలు స్వయంగా తెలుసుకోవడం జరిగిందని ,అలాగే ఈరోజు తమకు జీవితంలో మర్చిపోలేని రోజు అని విద్యార్థులు అన్నారు. ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా విద్యార్థుల్లో ఉన్న నైపుణ్యాలు బయటికి తీసుకురావడం జరుగుతుందని తెలియజేశారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించిన అనుభవాలను సమావేశంలో వివరించారు.. ఈ సందర్భంగా ఎంఈవో (పాఠశాల ప్రధానోపాధ్యాయులు) వెంకట్ రెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టంతో చదివితే ఉన్నత శిఖరాలు చేరవచ్చని అన్నారు.విద్యార్థులు నైతిక విలువలు ఉన్నత ప్రమాణాలతో కూడిన విద్యను అభ్యసించాలని విద్య ఒక్కట్టె మనల్ని సమాజంలో ఉన్నత స్థాయిలో నిలబెట్టగలదని పేర్కొన్నారు. ప్రతిభ కనబరిచిన ఉపాధ్యాయ వేషధారణ కుడికాల శృతి,దసారం జ్యోత్స్న శ్రీ విద్యార్థులకు బహుమతులు అందజేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు జీవరత్నం, విష్ణుకుమార్,శ్రీనివాస్, సంతోష్, ప్రభావతి ,ఐజాక్ , ముస్తఫా ,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు




# 12 ఏళ్ల బాలుడి మిస్సింగ్ కేసును ఛేదించిన ఎస్సై పవన్ కుమార్

## తల్లితండ్రుల కళ్ళల్లో ఆనందం.

(ప్రజా గొంతుక న్యూస్ పోలవరం) పోలవరం పోలీసులు గంట వ్యవధిలోనే మిస్సింగ్ కేసును ఛేదించారు. ఈ సంఘటన పోలవరం మండలంలోని పట్టిసీమ గ్రామం బంగారం పేటలో చోటు చేసుకుంది .ఎస్సై ఎస్ ఎస్ ఎస్ పవన్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం . పోలవరం మండలం లోని బంగారం పేట గ్రామానికి చెందిన కల్లపల్లి లోకేష్ ప్రైవేట్ ఉద్యోగి. ఇతని పెద్ద కుమారుడు పోలవరంలోని ఓ ప్రైవేట్ స్కూల్లో విద్యనభ్యసిస్తున్నాడు. కల్లపల్లి మేఘ సాయి అశ్వత్ ఏడవ తరగతి చదువుతున్నాడు. మార్చి4 ఉదయం తల్లిదండ్రులు లేచి చూడగా బాలుడు కనిపించకపోవడంతో దీంతో తల్లితండ్రులు చుట్టుప్రక్కల ప్రాంతాల్లో వెతికి చూశారు. తెలిసినవారు, బంధువులు ,స్నేహితులకు ఫోన్ చేసి చూశారు. ఫలితం లేకుండా ఆందోళనకు గురైన తల్లితండ్రులు వెంటనే పోలవరం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. పోలీసులు వెంటనే స్పందించి మిస్సింగ్ కేసు నమోదు చేసి బాలుడి ఆచూకీ కోసం స్పెషల్ టీంలను రంగంలోకి దించారు. పోలవరం నుంచి బస్టాండ్లు రైల్వే స్టేషన్లు జల్లెడపట్టారు. ఈస్ట్ గోదావరి తాళ్లపూడి బస్టాండ్ లో బాలుడి ఆచూకీ గుర్తించారు. బాలుడు పోలవరం లో నిడదవోలు బస్సు ఎక్కి అక్కడి నుండి రాజమండ్రి చేరుకోవడం జరిగిందని తల్లిదండ్రులు గుర్తుకు రావడంతో పోలవరం బయలుదేరే క్రమంలో తాళ్ళపూడిలో దిగి టిఫిన్ చేస్తున్న క్రమంలో గుర్తుతెలియని మహిళ బాలుడిని గుర్తించి పోలీసులకు సమాచారం అందించడంతో వెంటనే ఎస్సై పవన్ కుమార్ తాళ్లపూడి చేరుకొని అక్కడ మేఘ సాయి అశ్వద్ ని అదుపులోకి తీసుకుని తల్లితండ్రులకు అప్పగించారు. బాలుడి ఆచూకీ కనుగొన్న ఎస్సై పవన్ కుమార్ ను పోలవరం సిబ్బంది, మండల ప్రజలు అభినందించారు.



# ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

ప్రజా గొంతుక /,రంగారెడ్డి జిల్లా బ్యూరో

శంషాబాద్: శంషాబాద్ మున్సిపాలిటీలో మాజీ ఉపసర్పంచ్ షంషుద్దీన్ ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ ప్రత్యేక కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు, ముస్లిం సోదరులు పెద్ద సంఖ్యలో హాజరై, మతసామరస్యం, సామాజిక ఐక్యతను ప్రదర్శించారు.కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య అతిథులు నార్సింగ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ దూడల వెంకటేష్ గౌడ్,శంషాబాద్ బీజేపీ అధ్యక్షుడు సంజయ్ యాదవ్,మాజీ సింగిల్ విండో ఛైర్మన్ మహేందర్ రెడ్డి,మాజీ వైస్ ఎంపీపీ సురేష్ గౌడ్,మాజీ కౌన్సిలర్స్ జంగీర్ ఖాన్,కుమార్ అజయ్,మాజీ కోఆప్షన్ మెంబర్ అస్లాం,ప్రభాకర్,మాజీ ఎంపీటీసీ రఫిక్,మాజీ ఏఎంసీ డైరెక్టర్ జంగీర్ ఆఫీస హజర్ పార్టీ నాయకులు మరియు ముస్లిం సోదరులు,ఈ కార్యక్రమం మతసామరస్యం మరియు సామాజిక ఐక్యతకు ప్రతీకగా నిలిచి, పరస్పర ప్రేమాభిమానాలతో రంజాన్ మహోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు

# భూసేకరణ అయిపోయిందని కేంద్రానికి తప్పుడు సమాచారం




ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్చౌటుప్పల్,గజ్వేల్, భువనగిరి త్రిబుల్ ఆర్ భూనిర్వాసిత రైతులు బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీ గంగిడి మనోహర్ రెడ్డి మరియు త్రిబుల్ ఆర్ భూ నిర్వాసితుల ఐక్యవేదిక కన్వీనర్ చింతల దామోదర్ రెడ్డి ఆధ్వర్యంలో బిజెపి పార్టీ సీనియర్ నాయకులు రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కె లక్ష్మణ్ ని కలిసి నార్త్ సైడ్ అలైన్మెంట్ ని సౌత్ సైడ్ లాగా 28 కిలోమీటర్ల నుంచి 40 కిలోమీటర్లు మార్చాలని,నార్త్ సైడ్ అలైన్మెంట్లో సుమారుగా 113 గ్రామాలలో 1904 హెక్టార్ల భూమి అనగా 4705 ఎకరాల భూమి (ప్రస్తుతం రింగ్ రోడ్ల దగ్గర భూములు పెంచుతూ ది6000 ఎకరాలు తీసుకుంటున్నారు) లో 94% భూ సేకరణ అయిపోయిందని తప్పుడు సమాచారం కేంద్రానికి, ఎన్ హెచ్ ఏ ఐ కి ఇచ్చారని, కనీసం 20% కూడా భూసేకరణ జరగలేదని,చౌటుప్పల్ %ఉ% చిట్యాల నుంచి గజ్వేల్ వరకు ఇప్పటికే ఉన్న 100 ఫీట్ల రోడ్డు వలన, టోల్ గేట్లు కట్టి కొత్తగా వేస్తున్న త్రిబుల్ ఆర్ రోడ్డుని వాడాల్సిన అవసరం ఉండకపోవచ్చునీ దీనివలన త్రిబుల్ ఆర్ రోడ్డు కనీస ఆక్యుపెన్సి కూడా రాక ప్రభుత్వానికి నిర్మాణవ్యయం వృధా అవుతుందనీ,కావున ఉన్న రోడ్డుని డెవలప్ చేసుకుంటే సరిపోతుందనీ,15 సంవత్సరాల క్రితం వేసిన( ఓ ఆర్ ఆర్ ) ఔటర్ రింగ్ రోడ్డు ప్రస్తుతం 50% ఆక్యుపెన్సి కూడా లేని పరిస్థితి ఉంది అని దీన్ని దృష్టిలో పెట్టుకొని రైతులను ఇబ్బంది పెట్టకుండా ఉన్న రోడ్డును డెవలప్ చేసుకుంటే సరిపోతుందని కోరారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను నెరవేర్చలేనీ పరిస్థితిని పక్కదారి పట్టించడానికి కేంద్రానికి అశాస్త్రీయమైన తప్పులతో కూడిన డిపిఆర్ని పంపించి కేంద్రం అప్రూవల్ ఇస్తలేదని, బిజెపి మంత్రులు అడ్డుపడుతున్నారని కేంద్రం పైన బురద జల్లె ప్రయత్నం రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆపి నార్త్ సైడ్ త్రిపుల్ అలైన్మెంట్ ని శాస్త్రీయంగా రి సర్వే చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో త్రిబుల్ ఆర్ భూ నిర్వాసిత ఐక్యవేదిక రైతు నాయకులు గుజ్జుల సురేందర్ రెడ్డి,దబ్బేటి రాములు గౌడ్,మరుపాక లింగం గౌడ్ జాల వెంకటేష్ యాదవ్, బోరం ప్రకాష్ రెడ్డి,సందగల మల్లేష్ గౌడ్, జాల శ్రీశైలం యాదవ్, జాల నరసింహ యాదవ్, గుండెబోయిన వేణు యాదవ్, బల్కే మధు,నాగవెల్లి దశరథ గౌడ్, జనార్దన్ రెడ్డి,మెట్టు సుధాకర్ రెడ్డి, వల్లూరి భోగయ్య, గుండు శ్రీశైలం,గజ్వేల్ రైతులు జోసెఫ్, శ్రీనివాస్,బాల మల్లయ్య,కార్తీక్ ,మల్లేష్ తదితరులు పెద్ద మొత్తంలో పాల్గొన్నారు.